# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 288 | హైదరాబాద్ | సోమవారం 11-05-2026 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు..

## తమిళనాడు సీఎంగా
# విజయ్ ప్రమాణ స్వీకారం



- దాదాపు 59 ఏళ్ల తర్వాత ద్రావిడేతర సీఎంగా బాధ్యతలు
- తొలిసారే 108 స్థానాలు గెలిచిన తమిళగ వెట్రి కళగం పార్టీ
- ప్రమాణ స్వీకారానికి హాజరైన రాహుల్ గాంధీ, ఇతర రాజకీయ నేతలు

11లో

## తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు
# శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

- ప్రధాని మోదీ చేతుల మీదుగా తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం
- జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన
- భారత్ 'రిఫార్మ్స్ ఎక్స్‌ప్రెస్' వేగంతో దూసుకెళ్తోందన్న ప్రధాని మోదీ
- ఈ ప్రాజెక్టులతో కనెక్టివిటీ మెరుగుపడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని హామీ

11లో



## రాష్ట్రంలో...
# 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధి



- శంషాబాద్ ఎయిర్‌పోర్టులా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్
- రూ. 200 కోట్లతో అభివృద్ధి
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

11లో

## ఎప్పటికీ పార్టీ తలవంచే పని చేయను
# కంటతడి పెట్టిన బండి సంజయ్



- భయపడడానికి నేను ఫామ్‌హౌస్‌లో ఎలుకను కాదు
- రాజకీయంగా ఎదుర్కోలేకే నాపై తప్పుడు ఆరోపణలు
- పరేడ్ గ్రౌండ్ సభలో మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి భావోద్వేగం

11లో


గృహ मंत्रालय भारत सरकार

# మన జనగణన మన అభివృద్ధి



తెలంగాణ

గృహాల జాబితాకరణ & గృహ గణన

11 మే నుండి 9 జూన్

మిమ్మల్ని ఏమి అడుగుతారు ?

**ఇంటి సమాచారం :**
- భవనం సంఖ్య
- నేల, గోడలు & పైకప్పు యొక్క పదార్థాలు
- ఇంటి యొక్క నిర్ధిష్ట ఉపయోగం-(నివాస/నివాసేతర)
- ఇంటి పరిస్థితి

**ఇతరాలు**
- ప్రధానంగా వినియోగించే ధాన్యం
- మొబైల్ నంబర్ (జనాభా గణన కమ్యూనికేషన్ కోసం మాత్రమే)

**కుటుంబం గురించి ప్రాథమిక సమాచారం :**
- కుటుంబ సభ్యుల సంఖ్య
- కుటుంబ పెద్ద పేరు, లింగం మరియు కులం (ఎస్సీ, ఎస్టీ లేదా ఇతరులు)
- ఇంటి యాజమాన్య స్థితి
- గదుల సంఖ్య
- ఇంట్లో నివసిస్తున్న వివాహిత జంటల సంఖ్య

**సౌకర్యాలు :**
- తాగునీటికి మూలం
- త్రాగునీటి వనరు లభ్యత
- లైటింగ్ యొక్క ప్రధాన మూలం
- మరుగుదొడ్డికి యాక్సెస్
- మరుగుదొడ్డి రకం
- వ్యర్థ నీటి అవుట్‌లెట్
- బాత్రూమ్ సౌకర్యాలు
- వంటగది మరియు ఎల్‌పిజి / పిఎన్‌జి కనెక్షన్
- వంట కోసం ఉపయోగించే ప్రధాన ఇంధనం

**ఆస్తులు :**
- రేడియో / ట్రాన్సిస్టర్
- టెలివిజన్
- ఇంటర్నెట్ సదుపాయం
- కంప్యూటర్ / ల్యాప్‌టాప్
- మొబైల్ ఫోన్ / టెలిఫోన్
- ద్విచక్ర వాహనం / నాలుగు చక్రాల వాహనం

CBC 19108/13/0084/2627

» ఈ దశ జనాభా గణనకు పునాది వేస్తుంది

» మీ సమాచారం అంతా పూర్తిగా గోప్యంగా మరియు సురక్షితంగా ఉంటుంది

టోల్ ఫ్రీ నెం : 1855

మన బాధ్యతను నిర్వర్తించి, జనగణనలో పాల్గొందాం

CensusIndia2027

# ఇక డాలర్ టైమ్ అయిపోయిందా

బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరించారు. ఈ కూటమి కూడా తొందర్లోనే అంతమవుతుందని ట్రంప్ అన్నారు.బ్రిక్స్ దేశాలు అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నించాయని, అందుకే తాను ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ట్రంప్ శుక్రవారం వైట్‌హౌస్‌లో తెలిపారు.అయితే, ఈ సందర్భంగా ట్రంప్ ఏ దేశం పేరును ప్రత్యేకంగా ప్రస్తావించలేదుబ్రిక్స్ కూటమిలో కీలక దేశాలైన భారత్, రష్యా, చైనా తమ మధ్య త్రైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ట్రంప్ ఈ హెచ్చరికలు జారీ చేశారు.అంతకుముందు కూడా బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు చేశారు.భారత్, చైనా మధ్య సంబంధాలను తిరిగి గాడిలో పెట్టేందుకు రష్యా ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం చైనా దీనికి సానుకూలంగా స్పందిస్తోంది.చైనా, రష్యా, భారత్ మధ్య త్రైపాక్షిక సంబంధాలు కేవలం మూడు దేశాలకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా.. ఈ ప్రాంతంలో, ప్రపంచంలో శాంతిని, భద్రతను, స్థిరత్వాన్ని, అభివృద్ధిని అందించేందుకు సాయం చేస్తుందని చైనా విదేశీ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ చెప్పారు.త్రైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకోవడానికి రష్యా, భారత్‌లతో చర్చలు జరిపేందుకు చైనా సిద్ధంగా ఉందని లిన్ అన్నారు.రష్యా-భారత్-చైనా (ఆర్ఐసీ) ఫార్మాట్‌ను తిరిగి ప్రారంభించేందుకు భారత్, చైనాతో రష్యా చర్చలు జరుపుతోందని అంతకుముందు ఆ దేశ డిప్యూటీ ఫారిన్ మినిస్టర్ ఆండ్రీ రుడెంకో చెప్పారు.బ్రిక్స్ విషయం ప్రస్తావించిన ట్రంప్.. " బ్రిక్స్ అని పిలిచే ఒక చిన్న గ్రూప్ త్వరలోనే అంతం కాబోతుంది. డాలర్‌ను, డాలర్ ఆధిపత్యాన్ని, ప్రమాణాలను ఇది చేజిక్కించుకునేందుకు చూసింది" అన్నారు."బ్రిక్స్ గ్రూప్‌లోని అన్ని దేశాలపై మేం 10 శాతం సుంకాలను విధించనున్నామని చెప్పాను. ఆ తర్వాత రోజే వారు సమావేశం నిర్వహించారు. కానీ, ఎవరూ హాజరుకాలేదు" అని ట్రంప్ వెటకారంగా అన్నారు.ఆ తర్వాత ట్రంప్ మరోసారి డాలర్‌ను బలోపేతం చేయాలని, ప్రపంచ కరెన్సీగా దాన్ని ఉంచాలని నొక్కి చెప్పారు."మేం డాలర్‌ను పడిపోనీయం. ప్రపంచ కరెన్సీగా డాలర్ తన హోదాను కోల్పోతే, అది ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన మాదిరే అవుతుంది" అని తెలిపారు.'బ్రిక్స్ దేశాల కూటమి గురించి విన్నప్పుడు, నేను వారిపై కఠిన వైఖరిని అనుసరించాను. ఒకవేళ ఈ దేశాలు ఏకమైతే, త్వరలోనే ఈ గ్రూప్ అంతమవుతుంది" అని అన్నారు.ఈ ఏడాది జులై 6, 7 తేదీల్లో బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో బ్రిక్స్ 17వ సదస్సు జరిగింది. ఈ సదస్సు తర్వాత కూడా అదనంగా 10 శాతం సుంకాలను విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు.'బ్రిక్స్‌కు చెందిన ఏ దేశమైనా అమెరికా వ్యతిరేక విధానాలతో ఉంటే అదనంగా 10 శాతం సుంకాలను ఎదుర్కోవాలి. ఈ సుంకాల విధింపులో ఎలాంటి మినహాయింపు ఇవ్వం" అని జులై 7న ఒక సోషల్ మీడియా పోస్టులో ట్రంప్ రాశారు.ప్రపంచ పాలనను మెరుగుపర్చడం', 'అంతర్జాతీయ సుస్థిరత'పై బ్రిక్స్ రియో డిక్లరేషన్‌లో చర్చించారు. దీంతో పాటు ఏకపక్ష సుంకాలు, సుంకాలు లేకపోవడంపైనా చర్చ జరిగింది.ఈ డిక్లరేషన్ మేనిఫెస్టోలో అమెరికా పేరును ప్రస్తావించలేదు.వాణిజ్య విధానాలను వక్రీకరించి, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనలను ఉల్లంఘించే ఏకపక్ష సుంకాలు, నాన్-టారిఫ్ చర్యల వినియోగంపై బ్రిక్స్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయని రియో డిక్లరేషన్ పేర్కొంది.ఏకపక్ష బలవంతపు చర్యలు విధించడం అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడం కిందకే వస్తుందని ఈ డిక్లరేషన్‌లో బ్రిక్స్ దేశాలు పేర్కొన్నాయి.ఏకపక్ష ఆర్థిక ఆంక్షలు వంటివి ప్రపంచంపై ప్రతికూల ప్రభావాలను చూపిస్తాయని తెలిపాయి.ఈ బ్రిక్స్ సదస్సులో డబ్ల్యూటీఓ నిబంధనలకు అనుగుణంగా వాణిజ్యాన్ని సమర్థిస్తూ, బహుళ పక్ష వాణిజ్య విధానం గురించి చర్చించినట్లు తెలిపింది.2020లో భారత్, చైనా దేశాలకు చెందిన సైనికుల మధ్య ఘర్షణ నెలకొనడంతో, ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఆ తర్వాత ఆర్ఐసీ కోసం ఎలాంటి ప్రయత్నాలు జరగలేదు.ఆర్ఐసీ ఫార్మాట్‌ను తిరిగి ప్రారంభించడాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలిస్తోందని జులై 17న భారత మీడియాలో కథనాలు వచ్చాయి. మూడు దేశాలకు అనువైన విధానంలోనే ఏదైనా నిర్ణయం తీసుకుంటారని ఆ కథనాలు పేర్కొన్నాయి.షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ)లో పాల్గొనేందుకు ఐదేళ్లలో తొలిసారి భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనాకు వెళ్లిన సందర్భంగా.. ఆర్ఐసీ ఫార్మాట్‌పై చర్చలు జరిగాయి.ఏకపక్షం, రక్షణవాదం, అధికార రాజకీయం, బెదిరింపులు ప్రపంచానికి తీవ్ర సవాళ్లను విసురుతున్నాయి" అని జులై 14న జైశంకర్‌తో భేటీ అయిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ లీ చెప్పారు.అందుకే, రెండు దేశాలు సామరస్యంగా జీవించేందుకు, ఒకదానికొకటి సాయపడుతూ విజయం సాధించే మార్గాలను అన్వేషించాలని అన్నారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే అతిపెద్ద దేశాలు భారత్, చైనాలు.ఈ రెండు దేశాలు అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ విధించే అదనపు సుంకాల ముప్పు ముంగిట ఉన్నాయి. సుంకాలు విధిస్తామని 50 రోజుల్లో యుక్రెయిన్‌తో యుద్ధం ముగించేలా ఒప్పందానికి రావడానికి రష్యాపై ఒత్తిడి తీసుకు రానుంది అమెరికా.ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్షీణించాయని చైనా నిపుణులు అంటున్నారు.చైనీస్ న్యూస్ అవుట్‌లెట్ గ్వాంచాలో జులై 13న రాసిన కథనంలో.. అమెరికా, భారత్ మధ్య కొనసాగుతోన్న వాణిజ్య సంక్షోభాన్ని ఫుడాన్ యూనివర్సిటీకి చెందిన ఝి చావో ప్రస్తావించారు.భారత్‌ను కట్టడి చేసేందుకు పాకిస్తాన్‌ను వాడుకోవడం, రెండు దేశాల మధ్య బలవంతంగా సయోధ్యను కుదర్చడం వంటి వ్యూహాన్ని అమెరికా అవలంభించిందని ఆయన అన్నారు.చైనాకు చెందిన ఇంటర్నేషనల్ స్కాలర్ ప్రొఫెసర్ జిన్ కాన్‌రాంగ్ కూడా ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్షీణిస్తుండటంతో.. అమెరికా, పాకిస్తాన్ మధ్య సంబంధాలు ఇటీవల మరింత మెరుగుపడ్డాయని తెలిపారు.జూన్‌లో కెనడాలో జరిగిన జీ-7 సదస్సుకు హాజరయ్యేందుకు వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను కలవలేకపోయారని ప్రొఫెసర్ జిన్ అన్నారు.ఆ తర్వాత పాకిస్తానీ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ జనరల్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ వైట్‌హౌస్‌లో ఆతిథ్యం ఇచ్చిన తర్వాత భారత్ మరింత అసంతృప్తి వ్యక్తం చేసింది.చైనా, రష్యాతో అమెరికా సంబంధాలు ఉద్రిక్తతంగా మారాయి. యుక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన తర్వాత చైనా, రష్యాలు మరింత దగ్గరయ్యాయి.అమెరికా ఆధిపత్యంలోని ప్రపంచాన్ని తిరస్కరించి, బహుళ ధ్రువ ప్రపంచాన్ని అంటే పలు దేశాల మధ్య అధికారాన్ని పంపిణీ చేసే వ్యవస్థను సృష్టించాలని ఈ రెండు దేశాలు చర్చిస్తున్నాయి.అందుకే ప్రపంచంలో అమెరికా కరెన్సీ డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేసేందుకు రెండు దేశాలు చాలా కాలంగా ప్రయత్నిస్తున్నాయి.అమెరికా డాలర్‌తో కాకుండా చైనా కరెన్సీ యువాన్‌తో ఆసియా, ఆఫ్రికా, దక్షిణా అమెరికా దేశాలతో వాణిజ్యం చేయాలనుకుంటున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ 2023లో చెప్పారు.చైనా ఇప్పటికే రష్యాతో తన కరెన్సీ యువాన్‌తో ట్రేడ్ చేస్తోంది.

# విజయం అంటే ఏమిటి? నా జీవితం నేర్పిన పాఠం.

నా పేరు వివేక్ శర్మ. వయస్సు 32 ఏళ్లు.

ఎవరైనా "ఏం చేస్తారు?" అని అడిగితే, "ఒక చిన్న కిరాణా కొట్టు నడుపుతాను" అని బదులిస్తాను. నా సమాధానం విని చాలామంది నవ్వుతారు, మరికొందరు ఆశ్చర్యపోతారు. ఎందుకంటే నా గురించి వారికి తెలిసిన ఇంకో నిజం ఒకటుంది.

నేను IIT బాంబేలో కంప్యూటర్ సైన్స్ గోల్డ్ మెడలిస్ట్‌ను.

నా బీరువాలో ఇప్పటికీ ఒక ఆఫర్ లెటర్ భద్రంగా ఉంది. అది శాన్ ఫ్రాన్సిస్కోకు చెందిన ఒక కంపెనీ ఇచ్చిన ఆహ్వానం. ఏడాదికి ?240,000 (సుమారు 1.6 కోట్లు) జీతం. ఆ ఉత్తరాన్ని నేను చింపలేదు... కానీ ఆ ఉద్యోగంలో ఎప్పుడూ చేరలేదు.

ఆరంభం: పేదరికం - కలల ప్రయాణం

మాది కాన్పూర్‌లోని కిద్వాయ్ నగర్. రెండు గదుల చిన్న రేకుల ఇల్లు. నాన్న రైల్వే క్లర్క్, అమ్మ ట్యూషన్లు చెప్పేది. ఇద్దరి సంపాదన కలిపితే నెలకు 10,000 వచ్చేది.

మా నాన్న ఎప్పుడూ ఒకటే చెప్పేవారు: "నాన్నా, నువ్వు ఎంత చదవాలనుకుంటే అంత చదువు. డబ్బు గురించి చింతించకు."

నేను కష్టపడి చదివాను. 10వ తరగతిలో 95%, ఇంటర్‌లో 97% సాధించాను. కోటాలో కోచింగ్ కోసం నాన్న తన ప్రావిడెంట్ ఫండ్ డబ్బు తీశారు, అమ్మ తన బంగారు గాజులు అమ్మేసింది. ఆ త్యాగాల ఫలితంగా నాకు IIT బాంబేలో సీటు వచ్చింది. ఆ రోజు మా నాన్న వీధి మొత్తం మిఠాయిలు పంచారు. అమ్మ కళ్ళల్లో నీళ్లు తిరుగుతుండగా, "నా కొడుకు అమెరికా వెళ్తాడు" అని మురిసిపోయింది.

మలుపు: ఒక కఠినమైన ఛాలెంజ్

IITలో చదువుతున్నప్పుడే గూగుల్ ఇంటర్న్‌షిప్ చేశాను. వచ్చిన మొదటి స్టైపెండ్‌తో అమ్మకు వాషింగ్ మెషీన్ కొన్నాను. ఫైనల్ ఇయర్ ముగిసేసరికి అమెరికా కంపెనీలో భారీ జీతంతో ఉద్యోగం వచ్చింది. ఆగస్టు 2016లో నేను విమానం ఎక్కాలి.

కానీ విధి మరోలా ఉంది.

మార్చి నెలలో నాన్నకు గుండెపోటు వచ్చింది. ఆపరేషన్ కోసం ?3 లక్షలు ఖర్చయ్యాయి. మే నెలలో అమ్మకు బొమ్ము క్యాన్సర్ (స్టేజ్ 2) అని తేలింది. ఉన్న డబ్బులన్నీ ఆసుపత్రుల పాలయ్యాయి. ఇల్లు తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి.

ఒకవైపు నా చేతిలో ఆఫర్ లెటర్ ఉంది... మరోవైపు ఆసుపత్రి బిల్లులు ఉన్నాయి. విమానం ఎక్కి వెళ్లిపోతే నా కల నెరవేరుతుంది. కానీ వెనుక ఉన్న నా తల్లిదండ్రులను చూసుకునే వారు ఎవరు? ఆ రాత్రి మేడ మీద కూర్చుని ఆకాశంలో వెళ్తున్న విమానాలను చూస్తూ ఆలోచించాను.

మరుసటి రోజు నా వీసా ఇంటర్వ్యూను రద్దు చేసుకున్నాను. కంపెనీకి మెయిల్ ఇచ్చాను: "కుటుంబ ఆరోగ్య కారణాల వల్ల నేను రాలేకపోతున్నాను."

స్నేహితులు నన్ను పిచ్చోడు అన్నారు. అంత పెద్ద జీతాన్ని వదులుకున్నందుకు తిట్టారు.

?కిరాణా కొట్టు - కొత్త జీవితం

కాన్పూర్‌లోనే నెలకు ?35,000 జీతంతో ఒక చిన్న ఉద్యోగంలో చేరాను. పగలు ఆఫీసు, సాయంత్రం ఆసుపత్రి. అమ్మ కీమోథెరపీ వల్ల జుట్టు కోల్పోతుంటే చూసి తట్టుకోలేకపోయేవాడిని. రెండేళ్లు గడిచాక అమ్మ కోలుకుంది, నాన్న ఆరోగ్యం కుదుటపడింది. కానీ మా కంపెనీ మూతపడటంతో నా ఉద్యోగం పోయింది.

బెంగళూరు నుంచి ?18 లక్షల ప్యాకేజీతో ఆఫర్ వచ్చింది. కానీ నా తల్లిదండ్రులను వదిలి వెళ్లడం నాకు ఇష్టం లేదు. అందుకే నా ఇంటి కిందే ఒక చిన్న షాపు తెరిచాను: "శర్మ జనరల్ స్టోర్."

IIT గోల్డ్ మెడలిస్ట్ బియ్యం, పప్పులు అమ్ముతుంటే చూసి అందరూ ఎగతాళి చేశారు. కానీ నాకు తెలుసు, నేను చేస్తుంది దేనికోసమో. పగలు షాపులో ఉండటం, రాత్రిపూట ఫ్రీలాన్స్ కోడింగ్ చేయడం మొదలుపెట్టాను. ఖాళీ సమయంలో పేద పిల్లలకు కోడింగ్ నేర్పించేవాడిని.

విజయం అంటే జీతం కాదు... సంతృప్తి!

2022లో నేను నేర్పించిన ఒక విద్యార్థి నేషనల్ ఒలింపియాడ్ గెలిచాడు. IIT గ్రాడ్యుయేట్ కిరాణా కొట్టు నడుపుతూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాడు" అనే వార్త వైరల్ అయ్యింది. అదే సమయంలో పాత అమెరికా కంపెనీ జూ నాకు మెయిల్ చేశారు. వారు ఇండియాలో ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మొదలుపెడుతున్నారని, నన్ను లీడ్ చేయమని అడిగారు.

ఇప్పుడు నా జీవితం ఇలా సాగుతోంది:

ఉదయం: కిరాణా షాపు

మధ్యాహ్నం: పిల్లలకు బోధన

సాయంత్రం: గ్లోబల్ టెక్ టీమ్‌తో పని

ముగింపు

పోయిన నెలలో నాన్న 68వ పుట్టినరోజు వేడుక జరిగింది. ఆ రోజు నాన్న కన్నీళ్లతో ఇలా అన్నారు: "నా కొడుకు అమెరికా వెళ్లలేదు... కానీ నాకు అవసరమైనప్పుడు నా పక్కనే ఉన్నాడు."

?అమ్మ ఒకసారి అడిగింది, "ఆ పాత ఆఫర్ లెటర్ ఇంకా ఎందుకు దాచావు?" అని.

"నేను దేన్ని వదిలేసి వచ్చానో గుర్తుంచుకోవడానికి" అన్నాను నవ్వుతూ.

అమ్మ నవ్వి, "నువ్వు దేన్నీ వదలలేదు వివేక్... నువ్వు నీ బాధ్యతను ఎంచుకున్నావు" అంది.

నాకు ఎటువంటి బాధ లేదు. ఎందుకంటే, నా తల్లిదండ్రులకు ప్రతిరోజూ ఉదయం కాఫీ నేనే ఇస్తాను. అమ్మ ఆరోగ్యం నేను దగ్గరుండి చూసుకుంటాను. ఈ ఆనందాన్ని ఏ కోటి రూపాయల జీతమూ ఇవ్వలేదు.

చాలామంది అడుగుతుంటారు: "××చదివి కిరాణా కొట్టు ఎందుకు?" అని.

నా దగ్గర ఒకటే సమాధానం ఉంది:

"నా తల్లిదండ్రులే నా పాలిట అతిపెద్ద కంపెనీ... నేను దానికి ఫుల్ టైమ్ జబూని!"

# ఖురేషీలతో సమావేశం నిర్వహించిన నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 10(భారత శక్తి) బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట నిబంధనల అమలు,సామరస్య వాతావరణం కొనసాగింపుపై ఖురేషీలతో నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ ఇతర పోలీస్ అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో పండుగ సమయంలో ప్రభుత్వ నిబంధనలు, జంతువుల అక్రమ రవాణా నివారణ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు.అలాగే చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుకలు నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

ఈ సమావేశంలో నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, పట్టణ ఇన్స్పెక్టర్ సమ్మయ్య,ఇతర పోలీస్ అధికారులు, ఖురేషీ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



# అమ్మ ప్రేమకు వందనం

## ప్రతి తల్లి ఒక దేవతే...

అమ్మ...

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 10(భారత శక్తి) మన జీవితంలో మొదటి ప్రేమ...

మొదటి గురువు...

మొదటి స్నేహితురాలు...

మన బాధలో తోడుగా నిలిచే భుజం...

మన కన్నీటిని తుడిచే మృదువైన చేయి...

మన నవ్వుకోసం తన జీవితాన్ని అంకితం చేసే మహత్తర రూపం...

పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు

రాత్రంతా నిద్రపోకుండా చూసుకునేది అమ్మే...

జ్వరం వచ్చినప్పుడు మనకంటే ఎక్కువగా బాధపడేది అమ్మే...

పిల్లల ఆరోగ్యం కోసం ప్రతి క్షణం ఆలోచించేది అమ్మే...

అందుకే ప్రతి తల్లి ప్రేమ అమూల్యం...

ప్రతి అమ్మ ఒక దేవత...

ఈ పవిత్రమైన మదర్స్ డే సందర్భంగా

ప్రపంచంలోని ప్రతి తల్లికి

మా హృదయపూర్వక శుభాకాంక్షలు

డాక్టర్ నాలం స్వప్న

MBBS, MD Pediatrics

శిశు & బాలల వ్యాధుల నిపుణులు

స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

Doctors Line, Nirmal -- Telangana

పిల్లల కోసం ప్రత్యేక ఆరోగ్య సేవలు ?

నవజాత శిశు సంరక్షణ

పిల్లల సాధారణ ఆరోగ్య పరీక్షలు

టీకాలు & ఇమ్యూనైజేషన్

శ్వాసకోశ వ్యాధుల చికిత్స

అలర్జీలు & ఎదుగుదల సమస్యల పరిష్కారం

పోషణ & జీర్ణశక్తి సలహాలు

ఆధునిక పరీక్షలు & చికిత్సలు

అత్యవసర పిల్లల వైద్య సేవలు

శిశువుల నుండి యువ వయస్సు వరకు

సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ అందిస్తూ

ప్రతి తల్లి ముఖంలో ఆనందాన్ని చూడటం

మా నిజమైన సంతోషం...

ఆరోగ్యకరమైన పిల్లలు...

ఆనందమైన అమ్మలు...

అదే మా లక్ష్యం...

అమ్మ ప్రేమే మా ప్రేరణ...

మీ పిల్లల ఆరోగ్యం మా బాధ్యత...



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్



రేగొండ, 10 మే (భారత శక్తి) భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని జెన్వి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యారు.

భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోడం ఆదిలక్ష్మి ఉమేష్ గౌడ్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో కొడవటంచ ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, రేగొండ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ విజన్ రావు, సూరం వీరేందర్, పత్తి ప్రభాకర్, మేకల బిక్షపతి ఏడెల్లి శాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా బాసర మాస్టర్ ప్లాన్ అమలు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 10(భారత శక్తి) బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుపై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.



ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా లు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు గురించి పర్యటించారు.

ముందుగా అధికారులు సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆ తర్వాత ఆలయ ప్రాంగణం, మహాలక్ష్మి అమ్మవారి ఆలయం, వ్యాస గుహ తదితర ప్రాంతాలు తిరిగి చూశారు. మాస్టర్ ప్లాన్ అమలు గురించి కీలక అంశాలు చర్చించారు.

ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, బాసర మాస్టర్ ప్లాన్ అమలుతో ఆలయ రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. బాసర క్షేత్రం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. 225 కోట్ల రూపాయల వ్యయంతో బాసర ఆలయాన్ని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఆగమ శాస్త్రల నియమాల ప్రకారం, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా, అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, బాసర ఆలయ అభివృద్ధి కొరకు ఇటీవలి రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారని చెప్పారు. మాస్టర్ ప్లాన్ అమలు ద్వారా ఆలయం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భక్తులకు సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని చెప్పారు. రానున్న గోదావరి పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని వివరించారు.

ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎఎస్పీ సాయికిరణ్, ఆలయ ఈవో అంజనా దేవి తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా రైతుల ధాన్యం కొనుగోలు వేగం పెంచాలి:సిపిఎం



జనగావం(భారత శక్తి)మే10:రైతులు పండించిన వరి, మొక్కజొన్న ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి మార్కెట్ కేంద్రాల్లో పోసి రోజులు తరబడి అవుతున్న రైస్ మిల్లు వద్ద రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారకం భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సదుపాయాలు కూడా లేకపోవడం అత్యంత బాధాకరమని,గన్ని బ్యాగులు, లారీలను సమృద్ధిగా అందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని,రుతుపవనాలు ముంచుకొస్తున్నాయని,పండించిన పంటను అమ్ముకోవడానికి రైతన్నలకు కష్టాలు తప్పడం లేదని,రాత్రి అనక పగలనక కష్టపడి పండించిన ధాన్యం ఐకెపి కేంద్రాలలో రోజుల తరబడి దర్శనమిస్తున్న రైస్ మిల్లుల వద్ద దిగుమతి కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని,మిల్లర్లు తరుగు పేరుతో కింటాకు రెండు నుంచి మూడు కిలోల ధాన్యాన్ని కోత విధిస్తున్నారని,కళ్ళముందే నాణ్యమైన ఏ గ్రేడ్ ధాన్యాన్ని కూడా బి గ్రేడ్ గా మార్చి తక్కువ ధరలకు దోచుకుంటుంటే సివిల్ సప్లై అధికారులు పట్టించుకోవడంలేదని, మిల్లులో బియ్యం సేకరణ ప్రారంభించకపోవడంతో స్థలం లేక కొత్తదాన్యం దిగుమతి కావడం లేదని,మిల్లుల వద్ద వేసి ఉన్న లారీలను వెంటనే అన్లోడ్ చేసుకొని మిల్లులో స్థలం లేకపోతే ప్రభుత్వ గోదాంలో ధాన్యాన్ని నిల్వ చేయాలని,కొనుగోలు కేంద్రాల వద్ద పరివేక్షణ పెంచి రాంగ్ ఎంట్రీ లను సరిదిద్దాలని,రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వైఫల్యాన్ని నిరసిస్తూ ఈ నెల 11న జనగామ కలెక్టరేట్ ముందు జరిగే భారీ ధర్నాలో రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, మూస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రావెల్ బస్సును ఢీకొట్టిన ఆర్టీసీ

## ఎనిమిది మంది ప్రయాణికులకు గాయాలు

### -కండక్టర్ కు కుడి భుజం, ఎడమ కాలు, వెన్నపూస ఫ్యాక్చర్



అశ్వాపురం/మణుగూరు, మే 10 (భారతశక్తి): ముందు వెళ్తున్న సాయి రాజ్ ట్రావెల్ బస్సును వెనుక వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 8 మంది ప్రయాణికులు గాయాల పాలైన సంఘటన ఆదివారం ఉదయం అశ్వాపురం మండల కేంద్రమైన జగ్గారం క్రాస్ రోడ్డు సమీపంలో జరిగింది. మణుగూరు డిపోకు చెందిన ఎక్స్ప్రెస్ బస్సు మణుగూరు నుంచి ఖమ్మం వెళుతుండగా అశ్వాపురం మండలంలోని జగ్గారం క్రాస్ రోడ్డు సమీపంలో ఎదురుగా వెళ్తున్న సాయి రాజ్ ట్రావెల్ బస్సు ను వెనకవైపు నుంచి కొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 8మంది ప్రయాణికులకు ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులకు వైద్యం నిమిత్తం వెంటనే హుటాహుటిన 108 అంబులెన్స్ ద్వారా మణుగూరు ఏరియా హాస్పిటల్ కు తరలించారు. వీరిలో 7 గురికి స్వల్పంగా గాయాలు కాగా కండక్టర్ కు మాత్రమే కుడి, భుజం, ఎడమ కాలు, వెన్నపూస ఫ్యాక్చర్ అయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. స్వల్ప గాయాలైన ప్రయాణికులు ప్రధమ చికిత్స తీసుకొని డిచార్జ్ అయినట్లు సూపరింటెండెంట్ ప్రసాద్ వర్మ మీడియాకు తెలిపారు. తీవ్రంగా గాయపడిన కండక్టర్ ను మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్ లో హైదరాబాద్ తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ముందుగా వెళ్తున్న ట్రావెల్ బస్సును ఆర్టీసీ డ్రైవర్ ఓవర్ టెక్ చేయబోయి వెనుక ఢీ కొట్టినట్లు ప్రయాణికులు తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ సమీపంలో కన్పించక పోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదం విషయం తెలుసుకున్న మణుగూరు డిపో మేనేజర్ క్షతగాత్రులను పరామర్శించి, ప్రమాదం జరిగిన ఘటన స్థలంకు వెళ్ళి పరిశీలించారు.

# టెంపుళ్లలో వరుస చోరీలు చేసిన ఇద్దరు అరెస్ట్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 10( భారత శక్తి) భైంసా మండలంలోని చుచుంద్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులను లోకేశ్వరం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కొబ్బుల్లా మారుతి (తండ్రి గంగాధర్), పిల్లోల్ల రాజు (తండ్రి లక్ష్మణ్) అనే ఇద్దరు వ్యక్తులు ఈ నెల 8వ తేదీ అర్ధరాత్రి సుమారు 3:20 గంటల సమయంలో లోకేశ్వరం గ్రామంలోని శివాలయం టెంపుల్ గోడ దూకి ఆలయంలోకి ప్రవేశించారు. అనంతరం గడ్డపారాతో హుండీ పగలగొట్టే ప్రయత్నం చేయగా అలారం మోగడంతో గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు. దీంతో నిందితులు తాము వచ్చిన ద్విచక్ర వాహనాన్ని ఆలయం ముందు వదిలి అక్కడి నుంచి పరారయ్యారు.



ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన లోకేశ్వరం పోలీసులు, ఆదివారం ఉదయం చుచుంద్ గ్రామంలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో వారు తమ నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పలు దేవాలయాలు మరియు ఇతర ప్రదేశాల్లో చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారని పేర్కొన్నారు.

వీరు లోకేశ్వరం శివాలయం, బాగాపూర్ గ్రామంలోని లక్ష్మీనారాయణ టెంపుల్‌లో రెండు సార్లు, జగన్ మోహన్ రెడ్డి గెస్ట్ హౌస్ (బాగాపూర్), ఎడ్‌బిడ్ గ్రామంలోని మల్లన్న టెంపుల్, మాచకల్ గ్రామంలోని పోచమ్మ టెంపుల్, రాంటెక్ గ్రామంలోని మహాదేవ టెంపుల్, ఈలేగాం గ్రామంలోని మార్కండేయ టెంపుల్‌లలో చోరీలు చేసినట్లు విచారణలో వెల్లడైంది.

నిందితుల వద్ద నుంచి కొబ్బుల్లా మారుతి వద్ద రూ.3,500, పిల్లోల్ల రాజు వద్ద రూ.2,500 మొత్తం రూ.6,000 నగదును పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని, ఇద్దరినీ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# భైంసాలో దాబాలు, లాడ్జ్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఏఎస్పీ సాయి కిరణ్.




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,మే 10(భారత శక్తి) భైంసా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని భైంసా అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ) సాయి కిరణ్ ఆదివారం తమ సిబ్బందితో కలిసి పట్టణ పరిధిలోని దాబాలు, లాడ్జ్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా ఆయా దాబాలు, లాడ్జ్‌ల నిర్వాహకులు అతిథుల వివరాలను సక్రమంగా నమోదు చేస్తున్నారా, వచ్చిన వారి ఆధార్ కార్డులను తప్పనిసరిగా నమోదు చేస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు.

అదేవిధంగా భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అనే విషయాలను కూడా ఏఎస్పీ పరిశీలించారు. ప్రతి దాబా, లాడ్జ్‌లో ప్రధాన ప్రవేశ ద్వారాలు, పార్కింగ్ ప్రదేశాలు మరియు ఇతర ముఖ్య ప్రాంతాల్లో నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

దాబాలు, లాడ్జ్‌లలో అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపించినా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని ఏఎస్పీ సాయి కిరణ్ తెలిపారు.

ఈ తనిఖీల్లో పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# శిథిలావ్యవస్థ కు చేరుకున్న పలు కాలనీల రోడ్లు స్పందించని కూటమి ప్రభుత్వం

## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయి:సిపిఐ

ఎమ్మిగనూరు మే 10(భారత శక్తి)




ఎమ్మిగనూరు పట్టణంలో పలు ప్రధాన కాలనీలలో సిసి రోడ్లు శిథిల వ్యవస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో నూతన సీసీ రోడ్లు వేయడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న, సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారు. అనంతవరం శనివారం పట్టణ నడిబొడ్డున ఉన్న లక్ష్మీ పేట, వేణు విద్యాలయం స్కూల్,లైన్ లో పాడైపోయిన సిసి రోడ్డు స్థానంలో నూతన సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని ఆ కాలనీ మహిళలతో నిరసన వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో 34 వ వార్డులో వేణు విద్యాలయం స్కూల్ లైన్ లో రోడ్డు పరిస్థితి దయనీయంగా ఉందని, ఈ రహదారి నడవడానికి వీలు లేకుండా గుంతలతో ప్రమాదకరంగా మారిందని ఈ రోడ్డులో నిత్యం వెళ్లాలంటే విద్యార్థులకు,వృద్దులకు ,కాలనీ ప్రజలకు నరకం కనిపిస్తుందని,గర్భిణీలు స్త్రీలు చికిత్సకు హాస్పటల్ కి వెళ్లాలంటే ఈ రోడ్డు కు ఆటో కుడా రానటువంటి పరిస్థితి ఉందని,ఇంత అధ్వానంగా ఉన్న రోడ్డు మరొకటి లేదని వారు తెలిపారు. మున్సిపల్ అధికారులకు అనేకసార్లు విజ్ఞప్తి,వినతి, పత్రాలు ఇచ్చిన స్పందించకపోవడం బాధాకరమని పన్నుల విషయంలో మాత్రం ముక్కుపిండి బలవంతంగా పన్ను వసూలు చేస్తున్నారే తప్ప ఈ కాలనీ ప్రజలకు నడవడానికి కనీసం రోడ్డు కూడా వేయలేదని, మున్సిపల్ అధికారులు తక్షణమే నూతన సిసి రోడ్డు వేసి నరకం నుండి విముక్తి కలిగించాలని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వ నాయకులు అసెంబ్లీ ఎన్నికల లో అధికారంలో వస్తే రెండు నెలలు లో రోడ్డు వేస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చి ఓట్లు వేయించుకోవడం జరిగిందని, కానీ గెలిచిన తర్వాత కనీసం ఆ కాలనీ వైపు కన్నెత్తి చూడడం లేదని కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వ నాయకులపై విమర్శలు చేయడం జరుగుతుందని, కాబట్టి స్థానిక ఎన్నికల లోపు ఈ కాలనీకి నూతన సిసి రోడ్డు వెయ్యకపోతే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని కాలనీ ప్రజలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మల్లికార్జున గౌడ్ వీరేష్,నరసింహులు,జాఫర్ పటేల్, మరియు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఆపరేషన్ వజ్రపహార్ నాఖాబందీ కార్యక్రమం

.– తిరుమల పాపవినాశనం ప్రాంతంలో ప్రత్యేక నాఖాబందీ తనిఖీలు.

– పలు శాఖల సమన్వయంతో రెండు బృందాలుగా విస్తృత తనిఖీలు

.– 110 షాపుల పరిశీలన, అనుమానితులు మరియు గుర్తింపు లేని వాహనాలపై అరా

.– లైసెన్సులు, వర్కర్ల వివరాలు, నిషేధిత వస్తువులపై ప్రత్యేక దృష్టి.

– తిరుమలలో భక్తుల భద్రత, పవిత్రత పరిరక్షణలో భాగంగా, డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన మరియు ప్రతిజ్ఞ.

తిరుపతి : మే 10(భారత శక్తి)

పాపవినాశనం ప్రాంతంలో ప్రత్యేక నాఖాబందీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పోలీస్, టీటీడీ విజిలెన్స్, ఏపీ ఫారెస్ట్, టీటీడీ ఫారెస్ట్, ఫైర్, రెవెన్యూ, ఎక్సైజ్, హెల్త్ తదితర శాఖలకు చెందిన సుమారు 52 మంది సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి పాపవినాశనం ప్రాంతంలోని షాపులు, వాహనాలు, సిబ్బంది వివరాలు, లైసెన్సులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో మొత్తం 110 షాపులను పరిశీలించగా, సరైన గుర్తింపు కార్డులు లేని 6 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. గుర్తింపు లేని 7 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న 21 షాపులను గుర్తించారు. అదేవిధంగా 24 మంది అనుమానితుల వేలిముద్రలను పరిశీలించారు.షాపులు టీటీడీ, ఫారెస్ట్ శాఖల కేటాయింపుల ప్రకారమే నిర్వహిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించడంతో పాటు, అక్కడ పనిచేస్తున్న వర్కర్ల వివరాలను ధృవీకరించారు. గంజాయి, మద్యం, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు వంటి నిషేధిత వస్తువులను వినియోగించరాదని, తీసుకురావరాదని సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానికులకు అపరిచితులకు షాపులు బాడుగకు ఇవ్వకూడదని, సరైన గుర్తింపు లేకుండా పనుల్లో నియమించకూడదని అధికారులు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో 112 మరియు 1972 నెంబర్లను వినియోగించాలని అవగాహన కల్పించారు.అదేవిధంగా స్థానిక యువత, వర్కర్ల చేత డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించారు.

# కరివేన గ్రామంలో శక్తి యాప్ అవేర్నెస్ ప్రోగ్రాం

నంద్యాల మే 10(భారత శక్తి)



ఆత్మకూరు ఏఖా మనోహర్ తో కరివేన పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ నాయక్, శక్తీ టీమ్ సిబ్బందిహెడ్ కానిస్టేబుల్ నూర్ అహమ్మద్, డబ్ల్యూ. హెచ్. జి సుప్రియ .ఆధ్వర్యంలో ఆత్మకూరు ఏఖా పరిధిలోని కరివేన గ్రామం లో ఔఖీఉా ఉపాధి హామీ పథకం లో భాగంగా జరుగుచున్న కరువు పనికి వచ్చిన మహిళలకు మరియు మగ వారికి " శక్తీ యాప్ " అవేర్నెస్ ప్రోగ్రాము లో భాగంగా మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన " శక్తి యాప్ " గురించి మరియు శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 గురించి తెలుపుతూ, మహిళల రక్షణకై ఏర్పాటు చేసిన పోక్సో చట్టం గురించి బాల్యవివాహాలు, చిన్న పిల్లలపై నేరాలు జరగకుండా ఆపుటకు 1098 ఫిర్యాదు చేయవలెనని, ఉమన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112, 100 కి ఫోన్ చేయవలెనని, సైబర్ క్రైమ్ జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయవలెనని, ఫేక్ కాల్స్,జీఖూఎ ఫైల్స్ లాంటివి ఏదన్నా వాట్స్ అప్ లో పంపితే వాటిని ఓపెన్ చేయొద్దు అని తెలుపుతూ, వాటి ద్వారా వారికీ జేరిగే ఆర్థిక నష్టాల గురించి కూడా తెలిపి,వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అలాగే అవేర్నెస్ ప్రోగ్రాములో పాల్గొన్న అందరు వారి మొబైల్స్ నందు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకొని, ఆపద సమయం లో ఎలా ఉపయోగించుకోవాలో తెలుపుతూ అవేర్నెస్ కలిపిస్తూ ప్రోగ్రాము చేయడం జరిగినది. అదేవిధంగా మీ, మీ ఇంట్లోని మగవారు వారి మోటార్ సైకిళ్లను నడిపేటప్పుడు ఖచ్చితంగా తలకు హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేసే లాగా చెప్పమని చెప్తూ ఏదైనా అనుకోకుండా యాక్సిడెంట్లు జరిగితే తలకు దెబ్బలు తగలడం వల్లనే నూటికి 90 శాతం మంది చనిపోవడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు కచ్చితంగా తలకు హెల్మెట్ ధరించమని తెలిపారు. అదేవిధంగా అక్కడికి వచ్చిన మగవారికి ఎవరు కూడా మద్యం తాగి వాహనాలు నడపవద్దని తెలుపుతూ అట్లా తాగి వాహనాలు నడిపితే 10 వేల రూపాయలు ఫైన్ లేదా జైలు శిక్ష ను కోర్టు వారు విధిస్తారు అని తెలుపుతూ అవేర్నెస్ కలిగించడం జరిగింది

# గర్భిణీలకు పోషకాహారం అందించిన గోగులపాటి రాజు ఆదర్శనీయులు

## తెలుగు రైతు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పరుచూరి




అమరావతి మే 10(భారత శక్తి)

సృష్టిని సృష్టించనున్న గర్భిణీలకు పోషకాహారం అందించిన గోగులపాటి రాజు ఆదర్శనీయులని బలమైన పోషకాహారాన్ని రెండు సంవత్సరాలుగా పంపిణీ చేస్తున్న జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ సేవలు మరువలేమని తెలుగు రైతు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ,బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగులపాటి రమాదేవి,రాజు దంపతుల సహకారంతో శనివారం గర్భిణీలకు వారి సహాయకులకు భోజనంతోపాటు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.ఈసందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అన్న సంకల్పంతో గర్భిణీలకు రెండు సంవత్సరాల నుండి పోషకాహారాన్ని అందిస్తున్న జన చైతన్య సమితి నిర్వాహకులు అభినందనీయులని అన్నారు.గర్భిణీలకు పౌష్టికాహారం అందించటానికి మంచి మనసుతో ముందుకు వచ్చిన గోగులపాటి రాజు కుటుంబ సభ్యులు ఆదర్శనీయులని అన్నారు.రాజు మాట్లాడుతూ సామాజిక సేవలో జనచైతన్య సమితి దశాబ్దాల కాలంగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు.ఈకార్యక్రమంలో జనచైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దాసరి విజయ్ బెన్నిబాబు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,వాకా ప్రవీణ్ కుమార్,అందే నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు. భోజనంతోపాటు కోడిగుడ్లు,యాపిల్ కాయలు,దానిమ్మకాయలు, అరటి పండ్లు,డ్రైఫ్రూట్ లడ్లు, కొబ్బరితో తయారుచేసిన ఉండలు,ఖర్జూర పళ్ళు వేరుశనగ విత్తనాలతో తయారుచేసిన వేరుశనగ ఉండలను పంపిణీ చేశారు.

==============================

# మురికి కాలువ నిర్మాణ పనులు పరిశీలించిన కమిషనర్ నరసింహారెడ్డి

బద్వేలు మే 10(భారత శక్తి)

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో పద్మావతమ్మ హాస్పిటల్ నుండి పూలే విగ్రహం వరకు 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న ప్రధాన డ్రైన్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ పనుల పురోగతిని సమీక్షించి, నిర్ణీత గడువులోపు నాణ్యతతో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ శివారెడ్డి కి సూచించారు.రాబోయే వర్షాలను దృష్టిలో పెట్టుకొని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రత్యేకంగా ఆదేశించారు.అలాగే పనులు సజావుగా కొనసాగేందుకు ప్రజలు కాంట్రాక్టర్ కు సహకరించాలని, అలాగే కాంట్రాక్టర్ కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని కమిషనర్ సూచించారు.ఇరువురు పరస్పర సహకారంతో పనులను సమయానికి పూర్తి చేయాలని పేర్కొన్నారు.నిర్మాణ సమయంలో ప్రజలకు లేదా కాంట్రాక్టర్ కు ఎటువంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.



# రాయలసీమ అభివృద్ధికి రైల్వే ప్రాజెక్టులు కీలకం... యాదవ కుల జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్...

రేణిగుంట మే 10(భారత శక్తి)

?ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో రైల్వే జోన్ల ఏర్పాటు మైలురాయిగా నిలుస్తుందని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్ పేర్కొన్నారు. తిరుపతిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధిని వివరిస్తూ రాయలసీమ ప్రాశస్త్యాన్ని మరియు ఇక్కడి అవసరాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు.?ఒకప్పుడు రతనాలసీమగా విరాజిల్లిన రాయలసీమలో అపారమైన సహజ వనరులు మరియు ఎంతో సారవంతమైన భూములు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రాంతానికి పూర్వవైభవం రావాలంటే పారిశ్రామిక, రవాణా రంగాలు బలోపేతం కావాలని ఆకాంక్షించారు. రాయలసీమ ప్రాంతాన్ని కూడా రైల్వే జోన్లుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. దీనివల్ల ఇక్కడి నిరుద్యోగ యువతకు అపారమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని, యువత అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నా సరైన అవకాశాలు లేక వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమకు బుల్లెట్ ట్రైన్లు, గూడ్స్ రైళ్లు, నేషనల్ బ్రాడ్ గేజ్ లైన్ల విస్తరణ తక్షణ అవసరమని ఆయన పేర్కొన్నారు.?అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతిని ప్రత్యేక రైల్వే జోన్ గా ప్రకటించాలని వెంకటాద్రి యాదవ్ కోరారు. స్వామివారి దర్శనం కోసం ప్రతిరోజూ దేశ విదేశాల నుండి వచ్చే వేలాది మంది భక్తులకు రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతి దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతోందని, ఇక్కడ యువత ప్రతిభావంతులని, వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు.?విశాఖ రైల్వే జోన్ తో పాటు రాయలసీమ ప్రాజెక్టులు కూడా పూర్తయితేనే రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. గూగుల్ డేటా సెంటర్ వంటి సంస్థల వల్ల ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందుతుందని, రవాణా వ్యవస్థ మెరుగుపడటం వల్ల వాణిజ్య పరంగా రాష్ట్రం ముందంజలో ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొని రాయలసీమ అభివృద్ధికి మద్దతు తెలిపారు

# అధ్వానంగా మారిన రహదారికి మరమ్మతులు చేపట్టాలి



అరకులోయ మే 10(భారత శక్తి)

30 ఏళ్లుగా నిర్మించిన తారు రోడ్డు ధ్వంసమై నీటి కుంటల తలపిస్తున్నాయి గుంతలమయమైన రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చెపట్టాలని గిరిజనులుడిమాండ్ చేశారు అరకులోయ మండలం సుంకరమెట్ట జంక్షన్ నుండి పెద్దపాడు జంక్షన్ వరకు ఉన్న తారు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం గిరిజనులు పత్రిక విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి పలు పనుల నిమిత్తం ప్రయాణికులు రైతులు కళాశాల పాఠశాల విద్యార్థులు తదితరులు రాకపోకలు సాగిస్తారని తెలిపారు సుంకరమెట్ట జంక్షన్ నుండి మాడగడ కొత్తవలస పెదపాడు జంక్షన్ వరకు కంకర తేలిన రోడ్డు గుంతలమయంగా మారిందని దీంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం. అధికారులు రోడ్డు మరమ్మతులు చేయాలని గిరిజనులు డిమాండ్ చేశారు

# చాగలమర్రిలో వైభవంగా జాంబవంతుని ఆలయం జీర్ణోద్ధరణ కార్యక్రమం



చాగలమర్రి మే 10(భారత శక్తి)

నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గల అతి పురాతనమైన దేవాలయం శ్రీ జాంబవంతుని దేవాలయం.ఈ దేవాలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యములో దేవాలయ జీర్ణోద్ధరణ చేశారు.పూజారులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యములో గణపతిపూజ , పుణ్యాహవాచనము , ఋత్వికరణం , పంచగవ్యప్రాసన , కలశారాధన , స్వామి వారి పంచామృత అభిషేకాలు , గణపతి ప్రతిష్ట , శ్రీ కృష్ణుని ప్రతిష్ట , సూర్యదేవుని ప్రతిష్ఠ , ప్రధాన ఆలయ శిఖర ప్రతిష్ఠ , హోమాలు జరిపించారు. పూజారి లక్ష్మీకాంత్ శర్మ మాట్లాడుతూ ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమాలు వివరించారు.ఈ కార్యక్రమంలో పూజారులు లక్ష్మీ కాంత్ శర్మ , పవన్ కుమార్ , సోమనాథ్ శర్మ , చరణ్ కుమార్ ఆధ్వర్యములో జాంబవంతునికి విశేష పూజలు జరిపించి ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమాలు నిర్వహించారు.పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడ్డు వేణుగోపాల్ రెడ్డి , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భారత త్రివిధ దళాల నూతన అధిపతిగా లెఫ్టినెంట్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి

న్యూఢిల్లీ మే 10

దేశ రక్షణ రంగంలో అత్యున్నత పదవి అయిన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ గా లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) ఎన్.ఎస్. రాజా సుబ్రమణి నియమితులయ్యారు. ప్రస్తుత సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ ఈ నెల 30న పదవీ విరమణ చేయనుండటంతో, ఆయన స్థానంలో సుబ్రమణి బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్ నేతృత్వంలోని నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్ లో సైనిక సలహాదారుగా పనిచేస్తున్న ఆయన, ఈ నియామకంతో పాటు మిలిటరీ అఫైర్స్ డిపార్ట్మెంట్ సెక్రటరీగా కూడా వ్యవహరిస్తారు. వరుసగా మూడవసారి కూడా సీడీఎస్ పదవి ఆర్మీ విభాగానికే దక్కింది.దాదాపు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ సైనిక అనుభవం కలిగిన రాజా సుబ్రమణి, భారత సైన్యంలో అనేక కీలక బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించారు. 1985లో గర్వాల్ రైఫిల్స్‌లో కమిషన్ పొందిన ఆయన, అస్సాంలో ఉగ్రవాద వ్యతిరేక పోరాటాల్లో 16 గర్వాల్ రైఫిల్స్ విభాగానికి నాయకత్వం వహించారు. పశ్చిమ సరిహద్దులో భారత సైన్యానికి చెందిన అత్యంత కీలకమైన స్ట్రైక్ కోర్ కమాండర్‌గా, ఆర్మీ వైస్ చీఫ్‌గా , సెంట్రల్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా ఆయన సేవలు అందించారు. సరిహద్దుల్లో వ్యూహాత్మక సవాళ్లు ఎదురవుతున్న తరుణంలో ఆయన అనుభవం దేశానికి ఎంతో కీలకం కానుంది.నూతన సీడీఎస్ ముందు ప్రస్తుతం అనేక సవాళ్లు వేచి ఉన్నాయి. ముఖ్యంగా ఆర్మీ, నేవీ , ఎయిర్ ఫోర్స్ విభాగాలను ఏకీకృతం చేస్తూ థియేటర్ కమాండ్స్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాల్సి ఉంది. దీనితో పాటు, ఐరోపా , పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధాల కారణగా మారుతున్న యుద్ధ తంత్రాలకు అనుగుణంగా భారత సాయుధ దళాలను ఆధునీకరించడం, అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి అంశాలపై ఆయన ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంటుంది. ఎన్ఎస్సీఎస్ నుంచి సీడీఎస్ పదవికి ఎంపిక కావడం ద్వారా వ్యూహాత్మక నిర్ణయాల్లో ఆయనకు ఉన్న పట్టు రక్షణ రంగానికి అదనపు బలం కానుంది.మరోవైపు, భారత నౌకాదళానికి కూడా నూతన సారథిని ప్రభుత్వం ఖరారు చేసింది. వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ తదుపరి నేవీ చీఫ్ గా నియమితులయ్యారు. ప్రస్తుతం నేవీ వైస్ చీఫ్‌గా పనిచేస్తున్న ఆయన, మే 31న రిటైర్ కానున్న అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. కమ్యూనికేషన్ , ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ నిపుణుడైన స్వామినాథన్, గతంలో ఐఎన్ఎస్ విక్రమాదిత్య యుద్ధనౌకకు , వెస్ట్రన్ ఫ్లీట్‌కు కమాండర్‌గా పనిచేశారు. రక్షణ రంగంలోని ఈ కీలక మార్పులతో భారత భద్రతా వ్యవస్థ మరింత పటిష్ఠం కానుంది. అజిత్ డోవల్, రాజా సుబ్రమణి మధ్య ఉన్న అనుబంధం కేవలం ఉన్నతాధికారుల మధ్య ఉండే సంబంధం మాత్రమే కాదు. అది జాతీయ భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక బంధం. జాతీయ భద్రతా సలహాదారు గా డోవల్ దేశ రక్షణ వ్యూహాలను రచిస్తుంటే, ఆయన కార్యాలయంలో సైనిక సలహాదారుగా ఉన్న సుబ్రమణి ఆ వ్యూహాలకు సైనిక రూపాన్ని ఇస్తూ అత్యంత సన్నిహితంగా పనిచేశారు. గత సీడీఎస్ అనిల్ చౌహాన్ తరహాలోనే, డోవల్ పర్యవేక్షణలో దేశ భద్రతా సవాళ్లపై పూర్తి పట్టు సాధించిన వ్యక్తి కావడం వల్లే రాజా సుబ్రమణికి ఈ అత్యున్నత పదవి దక్కింది. కీలకమైన భద్రతా నిర్ణయాల్లో డోవల్ నమ్మకస్తుడైన సలహాదారుగా గుర్తింపు పొందడమే సుబ్రమణి నియామకానికి ప్రధాన కారణమైంది.

# టీటీడీ ఆగస్టు నెల దర్శన కోటా విడుదల వివరాలు

కడప మే 10(భారత శక్తి)

ఆగస్టు నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరా లను టీటీడీ ప్రజా సంబంధాల ముఖ్య అధికారి విడుదల చేసిన వాటిలో ఈ విధంగా ఉన్నాయి.తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను మే 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.ఈ టికెట్లు పొందిన వారు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.21న ఆర్జిత సేవా టికెట్ల విడుదలకల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. అదే విధంగా వార్షిక పవిత్రోత్సవాల (23-08-26 నుండి 25-08-26) టికెట్లను కూడా మే 21 ఉదయం 10గం. ఆన్లైన్ లో విడుదల చేయనున్నారు.వర్చువల్ సేవల కోటా విడుదలవర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదలఅంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.శ్రీవాణి దర్శన కోటా విడుదలశ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా?వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.25న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదలప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 25న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల?తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

# కడపలో టిప్పు సుల్తాన్ విగ్రహ వివాదం

కడప, మే 10

కడప నగరంలోని ఆల్మాస్ పేట సర్కిల్ పేరు మార్పు వ్యవహారం శనివారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ సర్కిల్‌ను టిప్పు సుల్తాన్ సర్కిల్ గా మార్చాలని ఒక వర్గం ప్రయత్నించగా, దానిని మరో వర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ వివాదంతో ఆల్మాస్ పేట ప్రాంతం ఒక్కసారిగా రణరంగంగా మారింది. ఇరువర్గాల మద్దతుదారులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకుని పోటాపోటీగా ఆందోళనలు చేపట్టడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.ఈ వివాదానికి ప్రధాన కారణం సర్కిల్ నామకరణం. ఆల్మాస్ పేట సర్కిల్‌కు టిప్పు సుల్తాన్ పేరు పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్న వారు, దానిని హనుమాన్ సర్కిల్ గా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, టిప్పు సుల్తాన్ పేరునే కొనసాగించాలని మరికొందరు పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి తోపులాటలు జరగడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ఒకరిపై ఒకరు నినాదాలు చేసుకుంటూ ముందుకు దూసుకెళ్లే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తత దాడుల స్థాయికి చేరింది. సమాచారం అందిన వెంటనే జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలను ఆల్మాస్ పేట సర్కిల్ వద్ద మోహరించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. నిరసనకారులను అదుపులోకి తీసుకుని శాంతిభద్రతలను కాపాడటానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపులోనే ఉన్నప్పటికీ, ముందస్తు జాగ్రత్తగా పోలీసులు పికెటింగ్‌ను కొనసాగిస్తున్నారు.ఈ వివాదంపై రాజకీయ ప్రకంపనలు కూడా మొదలయ్యాయి. భారతీయ జనతా పార్టీ (ఃఏఖ) , ఇతర హిందూ సంఘాలు టిప్పు సుల్తాన్ పేరు పెట్టడాన్ని మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నాయి. టిప్పు సుల్తాన్ హిందూ వ్యతిరేక పాలకుడని, అటువంటి వ్యక్తి పేరును ప్రజా ప్రదేశాలకు పెట్టడం సరికాదని వారు వాదిస్తున్నారు. మరోవైపు, టిప్పు సుల్తాన్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన దేశభక్తుడని ఆయన మద్దతుదారులు పేర్కొంటున్నారు. ఈ మతపరమైన, రాజకీయ వివాదం కడప నగరంలో చర్చనీయాంశంగా మారింది ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కొందరు కావాలని ఇటువంటి వివాదాలను తెరపైకి తెస్తున్నారని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. శాంతియుత వాతావరణం నెలకొనేలా ఇరువర్గాల పెద్దలతో చర్చలు జరిపి, త్వరలోనే ఒక పరిష్కారానికి రావాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. ప్రజలు ఎటువంటి రెచ్చగొట్టే పోస్టులను నమ్మవద్దని, శాంతిని కాపాడాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# బంగారు గొలుసు చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్

ఆళ్లగడ్డ మే 10

ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని దొర్నిపాడు మండలం కొండాపురం గ్రామంలో ఏప్రిల్ 29 వ తేదీన రామలక్ష్మమ్మ అనే వృద్ధురాలు మెడ లోని 6 లక్షల విలువ చేసే 4.2 తులాల బంగారు గొలుసును చోరీ చేసిన దొంగను వ్యక్తులను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. డి.ఎస్.పి. శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు అదే గ్రామానికి చెందిన జగన్మోహన్ రెడ్డి అనే వ్యక్తి భూసార పరీక్షలు చేయడానికి వచ్చినట్టు ఆమెను ఆమెను బెదిరించి మెడలోని గొలుసును చేరు చేశాడన్నాడు. రూరల్ సీఐ రమణ, దొర్నిపాడు ఎస్సై ఎస్సై శ్రీకాంత్ ఈ కేసులో కృషిచేసి పది రోజుల వ్యవధిలోని నిందితుడిని పట్టుకోవడం జరిగిందని అభినందించారు. నిందితుని రిమాండ్ కు పంపుతున్నట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

# తణుకులో కిలాడే లేడీ

ఏలూరు, మే 10

పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి వంచిస్తున్న ఘటనలు అనేకం వెలుగుచూస్తున్నాయి. ఆ కోవలోనే తాజాగా బంగారం కూడా చేరింది. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణంలో వెలుగుచూసిన ఒక భారీ ఆర్థిక మోసం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. అధిక వడ్డీ ఆశ చూపి, తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తామంటూ ఒక కిలాడీ జంట అమాయక ప్రజలను, ముఖ్యంగా మహిళలను నమ్మించి కోట్లాది రూపాయల మేర టోకరా వేసింది. సుమారు 25 కోట్ల రూపాయల మేర సాగిన ఈ భారీ కుంభకోణంలో బాధితులు ఇంకా ఉన్నారనే ప్రచారం జరుగుతుంది. బాధితుల కథనం ప్రకారం.. తణుకు పట్టణానికి చెందిన స్నేహలత, దుర్గాప్రసాద్ అనే దంపతులు లక్ష రూపాయలకు నెలకు 10 వేల నుండి ఏకంగా 30 వేల రూపాయల వరకు వడ్డీ ఇస్తామని నమ్మబలికారు. కేవలం వడ్డీ మాత్రమే కాకుండా బయట మార్కెట్ ధరతో సంబంధం లేకుండా కేవలం 12 వేల రూపాయలకే గ్రాము బంగారం ఇప్పిస్తామంటూ ఆశ చూపారు. వీరి మాటలు నమ్మిన పలువురు మహిళలు తమ వద్ద ఉన్న నగదుతో పాటు బంధువులు, స్నేహితుల వద్ద నుంచి కూడా అప్పులు తెచ్చి మరీ ఈ జంటకు అప్పగించారు. మొదట్లో నమ్మకం కలిగించడం కోసం కొందరికి వడ్డీలు చెల్లించి, ఆపై చేతులు ఎత్తేయటంతో ఇపుడు వారి చేతిలో మోస పాయిన బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బాధితుల్లో ఒకరైన ఉషారమ్య తాను 25 లక్షల నగదు, 30 కాసుల బంగారాన్ని సదరు జంటకు ఇచ్చినట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. అంతేకాకుండా ఆమె ద్వారా ఆమె కుటుంబ సభ్యులు, పరిచయస్తుల నుండి మరో 40 లక్షల నగదు, 60 కాసుల బంగారాన్ని కూడావారికి ఇచ్చినట్లు చెబుతున్నారు. మరో బాధితురాలు శైలజ సైతం తనకు జరిగిన అన్యాయాన్ని మీడియా ముందు ఏకరువు పెట్టారు. ఆమె నుంచి 36 కాసుల బంగారం, 44 లక్షల రూపాయల నగదును ఈ జంట కాజేసినట్లు వివరించారు. నగదు బదిలీకి సంబంధించిన వీడియోలు, ఇతర పక్కా ఆధారాలు తమ వద్ద ఉన్నాయని బాధితులు చెబుతున్నారు. డబ్బులు తిరిగి ఇవ్వమని ఒత్తిడి చేసిన బాధితులను ఈ కిలాడీ జంట రకరకాలుగా భయాందోళనలకు గురిచేసినట్లు తెలుస్తోంది. బాధితులపైనే తప్పుడు ఆరోపణలు చేయడమే కాకుండా వారి ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతామని, పరువు తీస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు విరు ఆరోపిస్తున్నారు.కాగా ఆరోపణలు ఎదుర్కొంటున్న దుర్గాప్రసాద్ గతంలో ఒక బంగారు దుకాణంలో గుమస్తాగా పనిచేసిన అనుభవం ఉండటంతో అదే రంగానికి చెందిన పలువురు వ్యాపారులను కూడా ఈ మాయాజాలంలోకి లాగి భారీగా వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం. ఈ మొత్తం వ్యవహారం పై దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చోళ్ల రాజు ఆధ్వర్యంలో బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. అటు పోలీసులు మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి కేసు నమోదు చేయలేదు. కోట్లాది రూపాయల మోసం జరగడంతో ఈ అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఇటువంటి ఆకర్షణీయమైన పథకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు

నెల్లూరు మే 10

కొడవలూరు మండలం రేగడిచెలిక వద్ద మహానాడు ఏర్పాట్లను ఎంపీ బీద మస్తాన్ రావుతో కలిసి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, తదితరులు అయనకు ఏర్పాట్లను వివరించారు.

సోమిరెడ్డి మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు జరగనుంది. కొడవలూరు మండలం రేగడిచెలిక వద్ద మహానాడు ఏర్పాట్లను ఎంపీ బీద మస్తాన్ రావుతో కలసి పరిశీలించాను.. మే 27, 28, 29 తేదీల్లో మహానాడు అంగరంగ వైభవంగా జరగబోతోంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా నెల్లూరులో మహానాడు నిర్వహిస్తుండటం ఆనందంగా ఉందని అన్నారు.

ఇఫ్ కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో చాలా విశాలమైన స్థలంలో భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. 200 ఎకరాలు సభా ప్రాంగణానికి, మరో 300 ఎకరాలు వాహనాల పార్కింగ్ కు సిద్ధమవుతున్నాయి. దశాబ్దాలుగా మహానాడుకు హాజరవుతున్నాం..నాంపల్లి గ్రౌండ్స్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నుంచి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ కు కార్యకర్తలతో కలిసి నడిచిపోయిన రోజులు ఇంకా గుర్తున్నాయి. నెల్లూరులో గతంలో అనేక సభలు నిర్వహించాం..మహిళా సదస్సు, సారా వ్యతిరేక ఉద్యమ సభతో పాటు అనేక ర్యాలీలు, సభలు విజయవంతంగా నిర్వహించాం. తొలిసారిగా మహానాడు నిర్వహించే అవకాశం వచ్చింది. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు నాయకత్వంలో చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు అంగరంగ వైభవంగా జరగబోతోంది. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు 13వ తేదీన మహానాడు ప్రాంగణంలో కమిటీలతో సమీక్ష నిర్వహించబోతున్నారని అన్నారు.

....

# బీసీ హాస్టళ్లు బేష్

## ఐవీఆర్ఎస్ సర్వేలో టాప్ ప్లేస్

**సంక్షేమ హాస్టళ్లలో 78.20 శాతంతో అగ్ర స్థానంలో బీసీ హాస్టళ్లు**

**విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయ సేకరణలో వెల్లడి**

**కూటమి ప్రభుత్వం రాకతో బీసీ బిడ్డల చదువుకు ప్రాధాన్యం**

**అధికారంలోకి రాగానే గత ప్రభుత్వపు రూ.110 కోట్ల డైట్ బకాయిల చెల్లింపు**

అమరావతి : మే 10

కూటమి ప్రభుత్వం రాకతో బీసీ బిడ్డల విద్యకు ఆసరాగా నిలిచే హాస్టళ్లు మెరుగైన పనితీరుతో ముందంజలో నిలుస్తున్నాయి. మౌలిక సదుపాయల కల్పన, ఆరోగ్యకరమైన మెనూ, బోధనలతో రాష్ట్ర స్థాయిలో బీసీ హాస్టళ్లు అగ్రగామిగా నిలిచాయి. పరిశుభ్రమైన వాతావరణం, పరిశుద్ధమైన తాగునీటి కల్పన, ఆరోగ్యభద్రతతో కూడిన విద్యను అందించడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల మనస్సును బీసీ హాస్టళ్లు గెలుచుకున్నాయి. హాస్టళ్ల నిర్వహణపై ప్రభుత్వ ఐవీఆర్ సర్వేలో మిగిలిన సంక్షేమ హాస్టళ్లకంటే బీసీ సంక్షేమ హాస్టళ్లు 78.02 శాతం సంతృప్త స్థాయిలతో ప్రథమ స్థానంలో నిలిచి ఔరా అనిపించుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 1110 బీసీ బాలురు, బాలికల హాస్టళ్లు ఉన్నాయి. గత ప్రభుత్వంలో బీసీ సంక్షేమ హాస్టళ్లు పూర్తిగా నిరాదరణకు గురయ్యాయి. నిధులు విడుదల చేయకపోవడంతో మరమ్మతులు సైతం నోచుకోలేకపోయాయి. కనీసం డైట్ బిల్లు కూడా చెల్లించకపోవడంతో బీసీ బిడ్డలు అర్థాకలితో నరకం చూశారు. కాస్మోటిక్ ఛార్జీలు సైతం చెల్లించిన పాపానపోలేదు. దినదిన గండంగా ఆ అయిదేళ్లు బీసీ హాస్టళ్లలో చదివే విద్యార్థులు కాలం నెట్టుకొచ్చారు. కూటమి ప్రభుత్వం రాకతో ఇతర సంక్షేమ హాస్టళ్లతో పాటు బీసీ సంక్షేమ హాస్టళ్లకు మంచిరోజులు ప్రారంభమయ్యాయి. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు బీసీ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ముందుగా బీసీ బిడ్డల ఆకలి తీర్చేలా రూ.110 కోట్ల మేర డైట్ బకాయిలను చెల్లించారు. నాటి నుంచి ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తూ వస్తున్నారు. కాస్మోటిక్ ఛార్జీలను సైతం విద్యార్థులకు సకాలంలో చెల్లిస్తున్నారు. 23 నెలల కాలంలో బీసీ హాస్టళ్ల మరమ్మతులు, ఇతర నిర్మాణాల కోసం రూ.100 కోట్లు వెచ్చించారు. రూ.2 కోట్లతో 104 హాస్టళ్లలో విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ అందజేయడానికి ఎస్.ఆర్. శంకరన్ రిసోర్స్ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో బీసీ బిడ్డలు 85.99 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# ఎల్ఆర్ఎస్‌కు మరో అవకాశం

సూర్యాపేట మే 10

):ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తుదారులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. ఇప్పటికే జూలై 31 నాటికి రాయితీతో చెల్లించిన వారికి క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పర్యాయం 25 రాయితీ ప్రకటించింది. అటు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించడంతో రాయితీ కల్పించడం దరఖాస్తుదారులకు కలిసివచ్చే అవకాశంగా చెబుతున్నారు.

అనుమతులు లేని వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేసిన యజమానులకు కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఊరట కల్పించింది. అక్రమ లేఅవుట్లలోని ప్లాట్ల క్రమబద్ధీకరణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్(ఎల్ఆర్ఎ?స)ను తీసుకువచ్చింది. ఇది ప్రభుత్వ అనుమతులు లేకుండా వెంచర్లలో




ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి వరంగా మారింది. ఇళ్లు నిర్మించుకునేందుకు ప్లాట్ల యజమానులు అనుమతుల కోసం మునిసిపాలిటీల్లో రూ.లక్షలు ఖర్చు చేయాల్సి వచ్చేది. అయితే 2017లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎ?సను ప్రవేశపెట్టి ప్లాట్ల కొనుగోలుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. వాటిని పరిశీలించి అర్హత మేరకు క్రమబద్ధీకరించారు. ఆ తర్వాత 2019లో మరోసారి ఎల్ఆర్ఎ?సకు అవకాశం కల్పించారు. కాకపోతే 2019లో మాత్రం నూతనంగా ఏర్పడిన మునిసిపాలిటీలు, పాత మునిసిపాలిటీల్లో విలీనమైన గ్రామాల్లో అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి మాత్రమే అవకాశం కల్పించారు. అయితే 2020 జనవరి 28వ తేదీలోపు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. దీంతో వేల సంఖ్యలో ప్లాట్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తులకు రూ.1000 డీడీ చెల్లించి దరఖాస్తులను ఆన్‌లైన్ చేశారు. కానీ వాటిని ఇప్పటివరకు పరిష్కరించలేదు.

25శాతం రాయితీ...

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 2024లో అధికారంలో వచ్చిన తర్వాత తాజాగా పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా చెల్లించాల్సిన ఫీజులో 25శాతం రాయితీ కూడా ప్రకటించింది. దీంతో గతంలో దరఖాస్తులు చేసుకున్న ప్లాట్ల యజమానులు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి వారి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోనున్నారు. దీంతో ఎల్ఆర్ఎస్ రూపంలో జిల్లావ్యాప్తంగా రూ.కోట్లలో ప్రభుత్వానికి ఆదాయం సమకూరనుంది.

జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల్లో

జిల్లాలో నూతనంగా ఏర్పాటైన తిరుమలగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీలతో పాటు సూర్యాపేట, కోదాడ పట్టణాల్లో విలీనమైన గ్రామాలల్లో ఏర్పాటుచేసిన అక్రమ లేఅవుట్లలోని స్థలాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించారు. అందుకోసం సూర్యాపేట పరిధిలో విలీనమైన దురాజ్‌పల్లి, బీబీగూడెం, కుడకుడ, గాంధీనగర్, పిల్లలమర్రి, రాయినిగూడెం, కుప్పిరెడ్డిగూడెం, దాసాయిగూడెం, కుసుమవారిగూడెం గ్రామాలు, కోదాడలో విలీనమైన తమ్మర, కొమరబండ గ్రామాల పరిధిలో వెలిసిన అక్రమ వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేసిన వారికి ఎల్ఆర్ఎస్ అవకాశం కల్పించారు.

జూలై 31 వరకు అవకాశం

ఎల్ఆర్ఎస్ కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు క్రమబద్ధీకరించుకునేందుకు జూలై 31వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అందుకోసం ముందుగా మునిసిపాలిటీల్లో భూమి యజమాన్యపత్రాలు, లింకు డాక్యుమెంట్లు, ఈసీ కాపీలు, స్థలం ఫొటోలు, గతంలో ఎల్ఆర్ఎస్ కోసం చెల్లించిన రూ.1000 రశీదును జత చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా 1 జనవరి 1985 నుంచి 30మార్చి 2018లోపు అక్రమ వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేసిన వారికి మాత్రమే అవకాశం కల్పించారు. అనుమతులు లేని అక్రమ లేఅవుట్లు, వ్యక్తిగత ప్లాట్లను నిషేధిత రిజిస్ట్రేషన్ల జాబితాలో నమోదు చేయించి క్రయ, విక్రయాలు నిలిపివేయించే అవకాశాలు ఉన్నా యి. ఒక వేళ ఆయా స్థలాల్లో ఏవైనా నిర్మాణాలు ఉంటే ఆస్తి పన్ను, విద్యుత్ బిల్లు నీటి బిల్లు మూడు రెట్లు పెంచి వసూలు చేసే అవకాశం ఉంది.

రూ.కోట్లలో మునిసిపాలిటీలకు ఆదాయం

ఎల్ఆర్ఎస్ ద్వారా జిల్లాలోని మునిసిపాలిటీలకు రూ.కోట్లలో ఆదాయం సమకూరనుంది. ఉదాహరణకు 100 చదరపు మీటర్ల స్థలం క్రమబద్ధీకరణకు చదరపు మీటరుకు రూ.200 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా రిజిస్ట్రేషన్ భూమి విలువలో వసూలు చేసే చార్జిలో 25 శాతం రాయితీ కల్పించారు. దీంతో ప్లాట్ల యజమానులు క్రమబద్ధీకరణకు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో రూ.కోట్లలో ఆదాయం సమకూరనుంది.

# ఏదుల-డిండి పనుల పురోగతిపై ముందడుగు

నల్లగొండ) మే 10

:డిండి ఎత్తిపోతల పథకం పనుల ను నిర్ణీత గడువులోగా పూర్తిచేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభిం చింది. ఈ ఎత్తిపోతల పథకానికి నీటి సోర్స్ అయిన ఏదుల రిజర్వాయర్ నుంచి డిండికి నీటిని తరలించేందుకు నిర్దేశించా ల్సిన 'మినిమం డ్రా లెవల్' పై ఇంజనీర్లు త్వరగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్రనీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. మినిమం డ్రా లెవల్ అంశంపై తొలుత నిర్ధారించిన పాయింట్‌పై నల్లగొండ, పాలమూరు ఉమ్మడి జిల్లాల నడుమ చెలరేగిన వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టేలా నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

ఏదుల-డిండి అనుసంధాన ప్రాజెక్టులో కీలకమైన పోతిరెడ్డిపల్లి బ్యారేజీ నిర్మాణానికి సైతం ఈ నెల 15లోగా పరిపాలనాపరమైన అనుమతులు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్ణయించారు. ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డితో కలిసి డిండి, ఎస్ఎల్‌బీసీ-ఏఎమ్మార్పీ పనులపై ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా మంత్రి ఈ కీలకమైన ఆదేశాలివ్వడంతో డిండి ఎత్తిపోతల పనుల్లో వేగం పెరుగుతుందని ఇంజనీర్లు అభిప్రాయపడుతున్నారు.

వివాదానికి కారణమైన మినిమం డ్రా లెవల్ పాయింట్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 3.50లక్షల ఎకరాలకు సాగునీరు, 228 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరిచ్చే డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేందుకు 2025 జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం జీవో 10 విడుదల చేసింది. దీని ప్రకారం రూ.1800 కోట్లతో ఏదుల-డిండి అనుసంధాన ప్రాజెక్టుకు అంచనా వ్యయం నిర్ధారించారు. ఈ పనులను ఎలా చేపట్టాలనే అంశంపై క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం ఈ ఏడాది ఫిబ్రవరి 6న నీటిపారుదలశాఖ ఈఎన్‌సీ నేతృత్వంలోని తనిఖీ కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇచ్చింది. ఏదుల నుంచి డిండి ఎత్తిపోతల పథకంలోని శివన్నగూడెం రిజర్వాయర్ వరకు నిర్మించే ప్రధాన కాల్వ 21.643 కిలోమీటర్ల వద్ద బెడ్‌లెవల్‌కి, ఏదుల రిజర్వాయర్‌లో తొలుత ప్రతిపాదించిన నీటిమట్టం ప్రకారం ఉండాల్సిన నీటిమట్టానికి మధ్య 4.9మీటర్ల వ్యత్యాసం ఉంటుందని నివేదికలో పేర్కొన్న ఈఎన్‌సీ కమిటీ, దీన్ని దృష్టిలో ఉంచుకొని డిండికి నీటిని తరలించడానికి ఏదుల రిజర్వాయర్ వద్ద 440మీటర్ల లెవల్స్‌ని నిర్ధారించాలని సిఫార్సు చేసింది.

సిఫారసులపై వివాదం..

వాస్తవానికి తొలుత పాలమూరు-రంగారెడ్డిలో భాగమైన వట్టెం రిజర్వాయర్‌కు ఏదుల రిజర్వాయర్ నుంచి 436.40 మీటర్ల నుంచే నీటి డ్రాలెవల్‌ని నిర్ధారించారు. అయితే తాజా సిఫార్సుల ప్రకారం ఇటు డిండితో పాటు, అటు వట్టెంకు సైతం 440 మీటర్ల లెవల్‌కు రిజర్వాయర్‌లో నీరు చేరాకే నీటిని తరలించాలని సూచించడంతో డిండి ఆయకట్టు రైతాంగంలో ఆందోళన మొదలైంది. ఏదుల రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 445 మీటర్ల వద్ద 6.59 టీఎంసీల గరిష్ట నీటినిల్వ ఉంటుంది. 440 మీటర్ల మట్టం వద్ద 4.16 టీఎంసీలు, 437 మీటర్ల వద్ద 3.04 మీటర్లు, 436 వద్ద 2.72టీఎంసీల నీరు నిల్వ ఉంటుంది. డిండికి డ్రాలెవల్‌ని 440కి మారిస్తే దిగువన 437నుంచి వట్టెంకు నీటి సరపరా జరుగుతుందని, దీంతో డిండికి రోజుకు 6వేల క్యూసెక్కులకు బదులు 1,500క్యూసెక్కుల నీరే వస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ప్రకారం నీటిని సేకరిస్తే మొత్తం 60 వరదరోజుల్లో గరిష్టంగా ఏడు, ఎనిమిది టీఎంసీల నీరు మాత్రమే వస్తుందనే వాదన డిండి రైతాంగం నుంచి, ఇక్కడి రాజకీయనేతల నుంచి వెలువడుతోంది. ఇరిగేషన్ తనిఖీ కమిటీలో ఉన్న సెంట్రల్ డిజైన్స్ విభాగపు అ?ధికారి కుట్రపూరితంగానే తెరమీదకు తెచ్చిన ఈ సిఫార్సుని, ఈఎన్‌సీ సైతం యథావిధిగా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లడంతో ఆందోళనలు తలెత్తాయి.

జిల్లా స్థాయి సమీక్షలోనూ..

డిండి ఆయకట్టు ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించే దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మార్చిలో నల్లగొండలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలోనూ డ్రాపాయింట్ లెవల్స్ సిఫారసులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సందర్భంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం దీనిపై మాట్లాడుతూ క్యాబినెట్ దృష్టికి తీసుకెళ్లి డిండి ఆయకట్టుకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో నెలల తరబడి రైతుల పడిగాపులు.

వనపర్తి మే 10

.జిల్లాలో సివిల్ సప్ లై అధికారులు పూర్తిగా విఫలం. క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించాలి.బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి వస్తున్నా రైతుల గోస అధికారులకు పట్టదా అని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున బిసి నాయకుల సమావేశంలో మండిపడ్డారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎటు చూసినా రోడ్డుపైన మొక్కలు, వడ్లు అరబోసి ఉండడంతో వ్యవసాయ మార్కెట్ కి వెళ్లి కొనుగోలు కేంద్రాలలో అక్కడ పరిశీలించగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న దన్నోజు అరవింద్ చారి ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ వడ్లు, మొక్కజొన్నలు సకాలంలో కొనుగోలు చేయకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారన్నారు. నెలల తరబడి కొనుగోలు కేంద్రాలలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీసం మౌలిక వసతులు కూడా లేని పరిస్థితుల్లో మార్కెట్ యార్డుల్లో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు తరబడి ధాన్యం దగ్గర పడిగాపులు కాసే విధంగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. చలికి, ఎండకు, వానకు సంబంధం లేకుండా ప్రతి నెల క్రమం తప్పకుండా ప్రభుత్వం అధికారులకు వేతనాలు చెల్లిస్తుంటే, రైతులు మాత్రం ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా నెలల తరబడి నిరీక్షించాల అని ప్రశ్నించారు. కేవలం పైపై సమీక్షలు చేస్తే సరిపోదని, అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నిలదీశారు. జిల్లాలో సివిల్ సప్లై వ్యవస్థ సక్రమంగా పని చేసి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని, అలా జరగనప్పుడు దళారులు రైతులను నిలువున ముంచి తక్కువ ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని, తక్షణమే ధాన్యం కాంటాలు చేసి ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేయాలని లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి హెచ్చరించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు యశ్వంత్ గౌడ్, శివ, శేఖర్, రాజు, మహేందర్ నాయుడు, అంజి యాదవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

=============================




# కొనుగోళ్లలో జాప్యానికి ప్రధాన సమస్య గోదాముల కొరతే

-యాదాద్రి): మే 10 యాసంగి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి దాదాపు నెలరోజులు కావొస్తున్నా.. ప్రక్రియ మాత్రం గాడిన పడలేదు. జిల్లావ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో తూకాల్లో జాప్యంతో ధాన్యం బస్తాలు పేరుకుపోతున్నాయి. తూకం వేయని ధాన్యం రాశుల వద్ద రైతులు రోజుల తరబడి నిరీక్షిస్తున్నారు. సహనం నశించి రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేపడుతున్నారు. ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రతిరోజు జిల్లాలో ఎక్కడో.. ఓ చోట రైతులు, రాజకీయ పార్టీల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయడానికి అధికార యంత్రాంగం ఎన్ని కసరత్తులు చేసినా.. క్షేత్రస్థాయిలో కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ చేయడానికి అవసరమైన సామర్థ్యం మేర గోదాముల కొరత పట్టిపీడిస్తోంది. జిల్లాలో ఏటికేడు వరిసాగు విస్తీర్ణం పెరుగుతూ వస్తోంది. వానాకాలం, యాసంగి తేడా లేకుండా ధాన్యం దిగుబడి సైతం గణనీయంగా పెరుగుతోంది. అయితే సేకరించిన ఈ ధాన్యాన్ని నిల్వచేయడానికి తగినంత సామర్థ్యంగల మౌలికమైన గోదాములను సమకూర్చుకోవడంలో ముందుచూపు కొరవడటం ప్రధాన సమస్యగా మారింది. ఏటా కోతల సీజన్‌లో కొనుగోళు జాప్యమవుతుండడంతో రైతుల ఆందోళన సాధారణ సమస్యగా మారింది. ప్రతీసారి కొనుగోళ్ల అప్పుడు మాత్రమే అటు ప్రజాప్రతినిధులకు, ఇటు అధికారులకు ధాన్యం నిల్వలకు గోదాముల కొరత అనే సమస్య జ్ఞాపకం వస్తోంది. దీంతో రైతుల ఆందోళనలు..అధికారుల ఉరుకులు, పరుగులు పరిపాటిగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మిల్లుల వద్ద దిగుమతులే ప్రధాన సమస్య

యాసంగి సీజన్‌లో వానాకాలం కంటే అధిక విస్తీర్ణంలో వరి సాగైంది. జిల్లాలో 3.14 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయ శాఖ అంచనాలు వేసింది. ఇందులో స్థానిక అవసరాలు, మిల్లర్లు, ట్రేడర్లు కొనుగోలు చేసే లక్ష మెట్రిక్ టన్నులను మినహాయించి 4.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యం. ఈమేరకు జిల్లావ్యాప్తంగా 357 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 312 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించారు. ఈ నెల 6వ తేదీ వరకు జిల్లాలో 72,806 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేశారు. ఇందులో 62,119 టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ఎగుమతులు చేశారు. అయితే ధాన్యం సేకరణ లక్ష్యంలో 20 శాతం లోపు కూడా పూర్తికాక ముందే మిల్లర్ల వద్ద ధాన్యం దిగుమతికి సమస్యలు ఉత్పన్నం కావడం..దీంతో మిల్లుల వద్ద దిగుమతి సరిపడా నిల్వలకు గోదాముల వసతి లేక లారీల దిగుమతిలో జాప్యం జరుగుతోంది. దీంతో కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలు వెంటవెంటనే తరలించడానికి అవరోధం ఏర్పడుతోంది. తూకం వెంటవెంట వేయకపోవడంతో రైతులు కల్లాల్లో తమ ధాన్యం రాశులతో రోజుల కొద్ది పడిగాపులు కాయాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి.

పేరుకుపోతు న్న ధాన్యం నిల్వలు

జిలా ?లలో యాసం గి ధాన్యం సేకరణ లక్ష్యం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు. ఈ మేరకు సేకరణకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టినప్పటికీ, సేకరించిన ధాన్యా న్ని నిల్వ చేయడానికి మిల్లర్ల వద్ద తగి న సామర్థ్యం లేదు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్, ప్రైవేట్ గోదాములతోపాటు మిల్ల ర్ల వద్ద గల వాస్తవ నిల్వ సామర్థ్యంతో అందుబాటులోగల గోదాములు కేవలం 2 లక్షల మెట్రిక్ టన్నులే. అయితే అందుబాటులోగల గోదాములకు రెట్టింపు సంఖ్య లో ధాన్యం కల్లాల్లో పేరుకుపోతుండటంతో ధాన్యం నిల్వలు అధికార యం త్రాంగానికి పెద్దసమస్యగా మారింది. జిల్లాలో 38 రైస్ మిల్లులున్నాయి. వీటి కి ఈ సీజన్‌లో 2.90లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించాలని లక్ష్యంగా పెట్టారు. అయితే తమ వద్ద గత రెండు సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ ధాన్యమే 3.40లక్షల మెట్రిక్ టన్నులు నిల్వలు ఉన్నందున అంత ధాన్యం దిగుమతి చేసుకోలేమని ముందస్తుగానే అధికారులకు తెలిపారు. అధికారులు, మిల్లర్ల మధ్య చర్చలు జరిగి దాదాపు 1.50 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతికి అంగీకరించారు. అందులో సైతం 50వేల మెట్రిక్ టన్నులకు ఇంటర్మీడియేట్ (ప్రైవేట్) గోదాముల్లో నిల్వలు చేయడానికి అనుమతించాలని కోరారు. దీంతో ప్రస్తుతం మిల్లర్ల వద్ద లక్ష మెట్రిక్ టన్నులు, వ్యవసాయ మార్కెట్ కమిటీల గోదాముల్లో 22వేల మెట్రక్ టన్నుల, స్టేట్‌వేర్ హౌసింగ్ గోదాముల్లో 3వేల టన్నులు, ప్రైవేట్ గోదాముల వద్ద 40 వేల మెట్రిక్ టన్నులు మొత్తంగా 65వేల మెట్రక్ టన్నుల గోదాములు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

ఇక మిల్లర్ల వద్ద లక్ష మెట్రిక్ టన్నులు కలుపుకుంటే మొత్తంగా కేవలం 1.65లక్షల మెట్రిక్ టన్నుల గోదాములు మాత్రమే ప్రస్తుతం కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతికి అందుబాటులో ఉన్నాయి. మరో 2.85లక్షల టన్నుల ధాన్యం నిల్వలకు గోదాముల కొరత ఏర్పడింది. ఈ గోదాముల కొరత కారణంగానే ధాన్యం కొనుగోళ్లు జాప్యానికి ప్రధాన కారణంగా భావించిన అధికారులు జిల్లాలో అందుబాటులోగల ప్రైవేట్ పరిశ్రమలు, ఇతర వ్యాపారుల గోదాములకోసం గాలింపులు చేపడుతున్నారు. ప్రైవేట్ గోదాముల్లో ధాన్యం నిల్వ చేయడం ద్వారానే కల్లాల్లో ధాన్యం వెంటనే ఎగుమతులు చేసి, కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికార యంత్రాంగం భావిస్తోంది.

# యూరియా విక్రయం నిలిపివేత

,యాదాద్రి) మే 10 :ఆహార పంటల సాగులో నానాటికీ పెరుగుతున్న ఎరువుల వినియోగాన్ని నియంత్రించడంతోపాటు, రైతులకు అందిస్తున్న సబ్సిడీ ఎరువులు అక్రమంగా తరలించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిఘా సారిస్తున్నాయి. ఎరువుల ఉత్పత్తిదారు నుంచి రిటైల్‌గా విక్రయించే డీలర్లు, జిల్లాల సరిహద్దుల వద్ద, పంటలు సాగుచేస్తున్న రైతు వినియోగ మోతాదులపై నిఘాపెట్టాయి. ఈ మేరకు అన్ని స్థాయిల్లో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశాయి. ఈ బృందాల్లో వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్, పరిశ్రమల, పౌరసరఫరాల, కార్మికశాఖ అధికారులు సభ్యులుగా ఉన్నారు.

టాస్క్‌ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో విరివిగా తనిఖీలు, అక్రమాలకు ఆస్కారం ఉండే ప్రదేశాల్లో సోదాలు నిర్వహించాలని ప్రభు త్వం ఆదేశాలు జారీచేసింది. యూరియా, తదితర ఎరువులను రైతులకు ప్రభుత్వం రాయితీ ధరలపై అందిస్తోంది. అయితే రాయితీ ధరలకు, బహిరంగ మార్కెట్‌లో వ్యవసాయాతేర వినియోగానికి ఎరువుల ధరల్లో దాదాపు 10 రెట్ల వ్యత్యాసం ఉంది. దీంతో రైతుల పేరుతో ఎరువులను అక్రమంగా తరలిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు సబ్సిడీ ఎరువులు పక్కదారిపట్టకుండా చర్య లు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడంతో వ్యవసాయశాఖ ఎరువుల విక్రయాలు, వినియోగం, అక్రమతరలింపులపై ప్రత్యేక దృష్టిసారించింది. కొద్ది రోజుల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానుండటంతో వ్యవసాయశాఖ ఎరువుల విక్రయాలు, వినియోగాన్ని క్రమబద్ధీకరించేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. అందులో భాగంగానే 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో నిర్వహిస్తున్న 'రైతు పండుగ'లో సైతం ఎరువుల వినియోగ మోతాదులపై రైతులకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నారు.

యాప్ ద్వారా విక్రయాలు, తగ్గని కొనుగోళ్లు...

ఎరువుల వినియోగాన్ని క్రమబద్ధీకరించేందుకు వ్యవసాయశాఖ ఫర్టిలైజర్ యాప్‌ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా బుక్‌చేసుకున్న రైతులు వారి సాగు విస్తీర్ణం, పంట రకానికి అనుగుణంగా అవసరమైన మోతాదులోనే యూరియాను అందిస్తోంది. అయినా యాసంగి సీజన్‌లో ఎరువుల వినియోగం ఏమాత్రం తగ్గలేదు. జిల్లా వ్యవసాయశాఖ అధికారుల అంచనాలకు మించి ఎరువుల విక్రయాలు సాగాయి. యాప్‌లో ఎరువుల స్టాక్ నమోదు చేసిన కొద్ది నిమిషాల్లోనే బుకింగ్ పూర్తికావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సామాన్య రైతులకు ఎరువులు, ముఖ్యంగా యూరియా దొరక్క ఆందోళనలు నిర్వహించారు. అయితే పంటలు సాగు చేయని భూవిస్తీర్ణం సైతం యాప్‌లో నమోదు చేసి ఎరువులను కొనుగోలు చేయడం ద్వారా జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం, అవసరమయ్యే ఎరువుల పరిమాణానికి మించి విక్రయకాలు జరిగినట్లు అధికారులు భావించారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి నెలకొనడంతో అసలు యాప్ ద్వారా కొనుగోలు చేసిన రైతులు ఎరువుల నిల్వలు వినియోగించారా? లేక అక్రమమార్గం పట్టాయా? అనే సందిగ్ధం నెలకొంది. అయితే ఈ వానాకాలం సీజన్‌లో అటువంటి పరిస్థితులు ఉత్పన్నం కాకూడదని వ్యవసాయ అధికారులు భావిస్తున్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎక్కడివక్కడే!

,,నల్లగొండ మే 10

: గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఈ నెలలోనైనా లబ్ధిదారులకు అందడం కష్టమే. ఇటీవల వీటిపై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఈ నెలాఖరులోగా ఇళ్ల నిర్మాణాలు, లబ్ధిదారుల ఎంపికతో పాటు, ఆయా కాలనీల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించింది. అందుకోసం అంతర్గత రోడ్లు, విద్యుత్ సదుపాయాలు, డ్రైనేజీ నిర్మాణాలు, ఇతర పెండింగ్ పనులను పూర్తిచేసేందుకు ప్రత్యేకంగా నిధులు సైతం కేటాయించింది. అయితే ఈ పనులేవీ ఎక్కడా వేగంగా సాగకపోతుండడంతో నెలాఖరుకు లబ్ధిదారులకు ఇవ్వడం సాధ్యమయ్యేలా కన్పించడం లేదు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత ప్రభుత్వం మొత్తం 12 అసెం బ్లీ నియోజకవర్గాల పరిధిలో 20వేల ఇళ్లను మంజూరు చేసింది. అందులో 6,360 ఇళ్ల నిర్మాణం మాత్రమే ప్రారంభించారు. అందులో నిర్మాణాలు దాదాపుగా పూర్తయి, కాలనీల్లోనూ మౌలికసదుపాయాలు కల్పించిన 1,644 ఇళ్లను అసెంబ్లీ ఎన్నికలకు ముందే లబ్ధిదారులకు పంపిణీచేశారు. మిగిలిన సుమారు 4,716 ఇళ్ల నిర్మాణాలు కొన్నిచోట్ల దాదాపు పూర్తవగా, మరికొన్ని చోట్ల శ్లాబ్ పూర్తయి ఫినిషింగ్ దశలో ఉ న్నాయి. ఇంకొన్నిచోట్ల శ్లాబ్ దశలో నిలిచాయి. అదేవిధంగా ఈ ఇళ్లున్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు సైతం పూర్తిగా ఏర్పాటు చేయకపోవడంతో అప్పట్లో వీటికి లబ్ధిదారులను ఎంపికచేసినా పట్టాలు అందజేయలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్, ఆ తదుపరి లోక్‌సభ ఎన్నికల కోడ్ రావడంతో ఈ పనులన్నీ ఎక్కడివక్కడే నిలిచిపోగా, రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దుచేసి ఎక్కువమంది లబ్ధిదారులకు మేలు చేసేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకువచ్చింది. వందల కోట్ల రూపాయలతో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను వృథాగా వదిలేస్తే శిథిలావస్థకు చేరుతున్నాయని, వాటిని లబ్ధిదారులకు అందజేస్తే ప్రజాధనం సద్వినియోగమవుతుందనే సూచనలతో ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం ఇటీవల నిధులు మంజూరు చేసింది. ఒక్కో ఇంటికి సగటున రూ.1లక్ష వరకు నిధులు కేటాయించి ఆయా పనులు చేపట్టింది. ఈ పనులన్నింటినీ నెలాఖరులోగా పూర్తిచేసి లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలివ్వాలని ప్రభుత్వం బలంగా సంకల్పించినా పనుల పురోగతి లేకపోవడంతో ఇళ్ల పంపిణీ జరగడం కష్టసాధ్యంగా కనిపిస్తోంది.

అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పరిస్థితి ఇలా..

నల్లగొండ నియోజకవర్గంలో నల్లగొండ కార్పొరేషన్, అన్నారెడ్డిగూడెం, దోమలపల్లి, చర్లగౌరారం, పానుగోడు, తిప్పర్తికి మొత్తం 1,400 ఇళ్లను మంజూరు చేశారు. అందులో అన్నారెడ్డిగూడెంలో 75 ఇళ్లను నిర్మించి 2023లోనే లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా నల్లగొండ సిటీలో 552 ఇళ్ల నిర్మాణం దాదాపు పూర్తయినా మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో లబ్ధిదారులను ఎంపికచేసినా ఇళ్లను స్వాధీనపరచలేదు. వీటిలో 341 ఇళ్లకు లక్కీడిప్ ద్వారా, మరో 121 మందికి వివిధ రికమండేషన్ల ద్వారా ఇళ్లను మంజూరు చేశారు. ఇక్కడ జీం2లో ఇళ్లను నిర్మించారు. విద్యుత్ కనెక్షన్ ఇచ్చినా, తాగునీటి ట్యాంకులు లేకపోవడంతో ప్రస్తుతం వాటి నిర్మాణం దాదాపు పూర్తవగా ఇళ్లకు కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. ఇటీవలే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్‌ను నిర్మించారు. అంతర్గత రోడ్లు పెండింగ్ ఉన్నాయి. ఈ పనులన్నీ పూర్తయితే లబ్ధిదారులకు ఇళ్లతాళాలు అప్పగించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. కనగల్, తిప్పర్తి, చర్లగౌరారం, దోమలపల్లిలో ఇళ్ల నిర్మాణాలు దాదాపు పూర్తయినా మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం జరుగుతోందని లబ్ధిదారులు వాపోతున్నారు.

నకిరేకల్ నియోజకవర్గంలో నార్కట్‌పల్లి, చిట్యాల, కట్టంగూరు మండలాల్లో 728 ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా, 450 ఇళ్లు పూర్తయ్యాయి. మరో 278 ఇళ్లు అసంపూర్తిగా నిలిచిపోయాయి. నార్కట్‌పల్లి మండలం నక్కలపల్లిలో 56 ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు. కట్టంగూరు మండలం అయిటిపాములలో డబల్‌ఇళ్లకు కేటాయించిన స్థలంపై వివాదం చెలరేగి హైకోర్టును ఆశ్రయించడంతో అక్కడ ఇళ్ల నిర్మాణాలు నిలిచాయి. చిట్యాల మ ండలం వట్టిమర్తి సహా ఇతర కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు దాదాపు పూర్తయినా మౌలిక సదుపాయాల్లేకపోవడంతో ఇటీవల ఆ పనులు ప్రారంభించినా అవి మందకొడిగానే సాగుతున్నాయి. వీటితో పాటు అసంపూర్తిగా నిలిచిన ఇళ్లకు సైతం నిధులిచ్చి పనులు పూర్తిచేయించి లబ్ధిదారులకు ఇళ్లను అందజేయాలని స్థానికులు కోరుతున్నారు.

దేవరకొండ నియోజకవర్గంలో చింతపల్లి మండలం నలువలపల్లిలో 20 మంది లబ్ధిదారులకు ఇటీవల ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ ఇళ్లు గత ప్రభుత్వ హయాంలోనే మంజూరైనా నిర్మాణాలు చేపట్టలేకపోయారు.

# సన్న బియ్యమూ తీసుకోలే..

,యాదాద్రి) మే 10 : జాతీయ ఆహార భద్రత పథకం కింద పేదకుటుంబాలకు అందిస్తున్న సన్న బియ్యానికి సైతం కొంతమంది ఆసక్తి చూపడం లేదు. సంక్షేమ పథకాలు, ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి విద్యుత్ బిల్లుల మాఫీకి ఉ పయోగపడతాయ నే కారణంతో ఆహార భద్రతాకార్డులను పోటీపడి తీసుకున్న లబ్ధిదారులు బియ్యం తీసుకెళ్లేందుకు మాత్రం అంతగా ఆసక్తిచూపడం లేదు. దీంతో అర్హతా ప్రమాణాలు పాటించకుండా ఆహార భద్రతా కార్డుల పంపిణీ కారణంగా అనర్హులకు సైతం పెద్దసంఖ్యలో కార్డు లు జారీ చేశారనే విమర్శలు వస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా భారత ఆహార సంస్థ గోదాముల్లో పేరుకుపోతున్న బి య్యం నిల్వలను తగ్గించి, కొత్త నిల్వలకు అవకాశం కల్పించేందుకు మూడు మాసాలకు సం బంధించిన బియ్యం కోటాను ముందస్తుగా పం పిణీ చేస్తూ వస్తోంది. అందులో భాగంగా ఏప్రి ల్, మే, జూన్ మాసాలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఏప్రిల్ 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో రేషన్ దుకాణాల్లో పంపిణీకి చర్యలు తీసుకున్నా రు. దాదాపు నెల రోజుల పాటు రేషన్ దుకాణాల్లో ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేసిన ప్పటికీ గణనీయ సంఖ్యలో ఆహార భద్రత కార్డుదారులు బియ్యం తీసుకోవడానికి ఆసక్తి చూపలేదు. దీంతో అనర్హులకు సైతం కార్డుల జారీ కారణంగానే ఈ పరిస్థితి నెలకొందని అధికారవర్గాలు భావిస్తున్నాయి.

బియ్యం తీసుకోని కార్డుదారులు 15.35శాతం

జిల్లాలో ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించి రేషన్ దుకాణాల్లో పంపిణీ చేసిన సన్నబియ్యాన్ని 15.35శాతం కార్డుదారులు తీసుకెళ్లలేదు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు నిబంధనల మేరకు అందించాల్సిన ఆహార భద్రతా కార్డులను, అనర్హులకు జారీ చేయడమే అందుకు కారణమనే ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాలో దాదాపు సగం జనాభాకు ఆహార భద్రత కార్డులు ఉన్నాయనే విషయం ఈ ఆరోపణలకు బలం చేకూరుస్తోంది. జిల్లాలోని ఆరు మునిసిపాలిటీలు, 427 గ్రామ పంచాయతీల పరిధిలో 2,50,789 ఆహార భద్రతా కార్డులు ఉన్నాయి. ఈ కార్డుల్లో సుమారు 8,35,060 మంది లబ్ధిదారులుగా నమోదయ్యారు. ఒక్కొక్కరికి నెలకు ఆరు కిలోల చొప్పున ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీచేస్తోంది. జిల్లాలో 515 రేషన్ దుకాణాలు ద్వారా బియ్యం పంపిణీకి 15,031.035 మెట్రిక్ టన్నులు నెలనెలా కేటాయింపులు చేస్తున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు మూడు మాసాల కోటాను ముందస్తుగా పంపిణీకి చర్యలు తీసుకున్నారు. ఏప్రిల్, మే, జూన్ మాసాలకు చెందిన సన్న బియ్యాన్ని రేషన్ దుకాణాల్లో ఏప్రిల్ 1 నుంచి 30వ తేదీ వరకు నెలరోజుల పాటు పంపిణీ చేశారు. మొత్తం కార్డుదారులు 2,50,789 మంది ఉండగా, ఈ బియ్యాన్ని 2,12,297మంది తీసుకున్నారు. మిగతా 38,492 మంది కార్డుదారులు అసలు రేషన్ దుకాణం ముఖమే చూడలేదు. సుమారు 15.35శాతం మంది రేషన్‌దుకాణాల్లో పంపిణీ చేస్తున్న సన్న బియ్యం తీసుకునేందుకు ఆసక్తి చూపకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరిలో ఏ కొద్దిమంది మాత్రమే స్థానికంగా లేకపోవడంతో తీసుకెళ్లలేదని కారణంగా భావించినా, ఎక్కువ మంది మాత్రం సంక్షేమ పథకాల లబ్ధికోసమే ఆహార భద్రతా కార్డులను తీసుకున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# రైస్‌మిల్లర్ కొండా లక్ష్మయ్య రిమాండ్

నల్లగొండ క్రైం, మే 10

రైస్ మిల్లర్ కొండా లక్ష్మయ్యను రెండు రోజుల క్రితం అరెస్టు చేయడంతోపాటు రిమాండ్‌కు తరలించారు. కొండా లక్ష్మయ్య విజయవాడ, జగ్గయ్యపేట జంక్షన్ సమీపంలో పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. ఈ విషయాన్ని పోలీసులు ధ్రువీకరించారు. నల్లగొండ సమీపంలోని నార్కట్‌పల్లి -అద్దంకి రహదారిపై రామ్‌లక్ష్మణ్ పారాబాయిల్డ్ మిల్లును లక్ష్మయ్య నడిపిస్తున్నారు. ఇదిలా ఉంటే గతంలో జరిగిన వివరాలను పరిశీలిస్తే 2022-23 యాసంగి పంట కాలంలో రూ.191 కోట్ల విలువైన సుమారు 5,89,533 క్వింటాళ్ల ధాన్యాన్ని చిట్యాల మండలంలోని వరలక్ష్మి మిల్లుతో పాటు కేతేపల్లిలోని చాముండేశ్వరీ మిల్లు, మునుగోడులోని మురళీ మనోహర ఆగ్రో ఫుడ్స్, నల్లగొండ రామ్‌లక్ష్మణ మిల్లు, కనకమహాలక్ష్మి మిల్లు, సుమాంజలి, గౌతమి రైస్ మిల్లు ఇండస్ట్రీకి చెందిన యజమానులు పక్కదారి పట్టించినట్లు గుర్తించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో మిల్లర్లపై కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. అరెస్టు చేస్తారన్న భయంతో మిల్లర్లు ఇతర ప్రాంతాలకు పరారయ్యారు. గత మార్చిలో సుమాంజలి, గౌతమి రైస్‌మిల్లుల య జమానుల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మిగిలిన ఆరుగురి ఆచూకీ కోసం వెతుకుతున్న సమయంలో కోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. కోర్టు వారి పిటిషన్ కొట్టివేయడంతో పోలీసులు కొండా లక్ష్మయ్యను అరెస్టు చే శారు. మిగిలిన వారిని కూడా అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి.

సినిమా

## ఇలా ఉంటే..
# డిప్రెషన్ మంచిదే

: పూరి జగన్నాథ్



డిప్రెషన్ వల్ల కొన్ని లాభాలున్నాయన్నారు ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్. 'పూరి మ్యూజింగ్స్' పేరిట ఇప్పటికే ఆయన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్న సంగతి తెలిసిందే. తాజా ఎపిసోడ్‌లో డిప్రెషన్‌పై తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే.. ''డిప్రెషన్ మంచిది కాదని మనందరికీ తెలుసు. అయినా ఏదో ఒక సమయంలో కుంగుబాటుకు గురవుతాం. అయితే దీని వల్ల పరోక్షంగా కొన్ని లాభాలున్నాయి. డిప్రెషన్ కారణంగా మనం స్లో అవుతాం. ఉరుకుల పరుగుల జీవితంలో ఇలాంటి బ్రేక్ మనకు అవసరం. స్నేహితులను కలవడం మానేస్తాం. మూడ్ ఆఫ్ అయి ఒంటరిగా కూర్చుంటాం. దీంతో లోతుగా ఆలోచిస్తాం. మీ అలవాట్లు, సంబంధాలు, వెళుతున్న దారి గురించి మిమ్మల్ని మీరే ప్రశ్నించుకుంటారు. చాలా నిజాయతీగా విశ్లేషించుకుంటారు. మిగతా వాళ్లతోపాటు మీరు చేస్తున్న తప్పులూ అర్థమవుతాయి. ఎవరికో మీరు చెప్పిన సమాధానం మంచిగా లేదని మీకు అర్థమవుతుంది. లేదా కొంతమందితో అలా ప్రవర్తించకుండా ఉండాల్సిందని మీరు ఫీల్ అవుతారు. మీరు ఎందుకు వెనకబడ్డారు? ఎక్కడ దారి తప్పుతున్నారు? అన్నది తెలుసుకుంటారు. ఇంతకుముందు మీరు సీరియస్‌గా తీసుకున్న విషయాలు చిన్నవి అని అర్థమవుతుంది. డిప్రెషన్‌కు గురైన వాళ్లు బాధను బాగా అర్థం చేసుకుంటారు. మిగతా వాళ్ల పెయిన్‌నూ ఇంతకుముందు కన్నా బాగా అర్థం చేసుకొంటారు. మీలో సహానుభూతి పెరుగుతుంది. బంధాలు మెరుగుపడతాయి. మీరు ఆర్టిస్ట్, రైటర్‌గానీ అయి ఉంటే డిప్రెషన్ తర్వాత మీ పని మరింత బాగుంటుంది''




## ఇక్కడ నేర్చుకున్నది
# అక్కడ ప్రదర్శించే అవకాశం

హిందీలో తన అందచందాలతో క్రేజీ కథానాయికగా అలరిస్తోంది దిశా పటానీ. ఆమె హాలీవుడ్‌లోకి కూడా అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. 'స్టాటిగార్డ్స్ వర్సెస్ హోలీగార్డ్స్ సాగా'లోని మొదటి చిత్రం 'ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్'లో దిశా నటిస్తుంది. ఇందులో ఆమె జెస్సికా పాత్రను పోషిస్తున్నట్లు శుక్రవారం విడుదలైన ట్రైలర్‌తో స్పష్టం చేసింది చిత్రబృందం. ఈ చిత్రం గురించి దిశ మాట్లాడుతూ... "ఇది చాలా ప్రత్యేకమైన ప్రాజెక్టు. ట్రైలర్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూశాను. తొలి అంతర్జాతీయ చిత్రంలో నటించడం మొదట థ్రిల్లింగ్‌గా అనిపించినా తర్వాత కొంచెం భయం వేసింది. కానీ, దీని వల్ల నటిగా నా నైపుణ్యాన్ని అన్వేషించుకునే అవకాశం లభించింది. అనుభవజ్ఞులైన, విభిన్నమైన నటీనటులతో కలిసి పనిచేయడం ఒక గొప్ప పాఠం నేర్పింది. కథ చెప్పడం అనేది భాష, భౌగోళిక సరిహద్దులకు అతీతమైనది. నటనలోని నిజాయతీనే విశ్వవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు మరింత దగ్గర చేస్తుంది. స్వదేశంలో నేను నేర్చుకున్న దానిని ప్రపంచ వేదికపైకి తీసుకొచ్చే అవకాశం ఈ సినిమా కల్పించింద"ని చెప్పింది. స్పేసీ, టైరిస్ గిబ్సన్, డాల్ఫ్ లండ్‌గ్రెన్‌లతో దిశా ఇందులో నటిస్తోంది. సూపర్ నేచురల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి కెవిన్ స్పేసీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ఏడాది విడుదల కానుందీ సినిమా. దిశ త్వరలోనే నటుడు ఇమ్రాన్ హష్మీ సరసన 'ఆవరాపన్ 2' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించడానికి ముస్తాబవుతుంది. అగ్రహీరో అక్షయ్ కుమార్ 'వెలకమ్ టు ది జంగిల్'లోనూ నటిస్తోంది.

## ఫారిన్‌లో ఉన్న
# మూవీస్ చేయొచ్చు..



ఉయ్యాల జంపాల మూవీతో హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది అవికా గోర్. పదమూడేళ్లు అవుతున్నా సరైన గుర్తింపు మాత్రం దక్కలేదు. సినిమా చూపిస్తా మావ, ఎక్కడికి పోతావు చిన్నవాడాతో పాటు మరికొన్నిమూవీల్లో మెరిసింది. టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో పేరు తెచ్చుకోలేకపోయింది.గతేడాది సోషల్ యాక్టివిస్ట్ మిలింద్ చంద్వానీ పెళ్లాడింది. పెళ్ తలి ర్వాత సినిమాలు చేసినా సక్సెస్ రాలేదు. దాంతో సినిమా లకు గుడ్‌బై చెప్పి భర్తతో కలిసి ఫారిన్‌లో సెటిలవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. బ్యాంకాక్‌లో సొంత ఇల్లు కొన్న విషయంపై ఓ ఇంట ర్ వ్యూలో రియాక్ట్ అయ్యింది. ఇల్లు కొన్నది నిజమేనని అన్నది. "నా కెరీర్ ఎదుగుదల కోసం మిలింద్ ఎన్నో త్యాగాలు చేశాడు. ఆయన లేకుండా నా జర్నీ ఊహించడం కష్టమే. అతడి కెరీర్ కోసమే బ్యాంకాక్‌లో సెటిలవ్వాలని నిర్ణయించుకున్నాం అని చెప్పింది. నాతో పనిచేయాలనుకునే వారు నన్ను ఎలాగైనా అప్రోచ్ అవుతారు. ఈ డిజిటల్ యుగంలో ఫారిన్‌లో ఉంటూ ఇండియాలో సినిమాలు చేయడం పెద్ద విషయం కాదు అని అన్నది. ప్రస్తుతం తెలుగులో అగ్లీస్టోరీ పేరుతో ఓ సినిమా చేస్తోంది ఈ అమ్మడు. నందు హీరోగా నటించిన ఈ మూవీ మే 22న థియేటర్లలోకి రాబోతుంది. ప్రణవ స్వరూప్ దర్శకత్వం వహించాడు

## పెద్ది ట్రైలర్ కు ముహూర్తం ఫిక్స్...
# సౌత్ లో కాదు, నార్త్ లో!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న పాన్‌ఇండియా చిత్రం 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ కీలక అప్‌డేట్ వెలువడింది. సినిమా ట్రైలర్‌ను మే 16న భోపాల్‌లో అత్యంత వైభవంగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నారు. హీరో రామ్ చరణ్, హీరోయిన్ జాన్వీ కపూర్‌తో పాటు దర్శకుడు బుచ్చి బాబు, నిర్మాతలు వెంకట సతీష్ కిలారు, సుకుమార్ తదితరులు ఈ వేడుకలో పాల్గొంటారు. ఈ ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నట్టు సమాచారం. ఈ లేటెస్ట్ కబురు సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా 'పెద్ది' రూపొందుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ క్రికెటర్, రెజ్లర్ (పహిల్వాన్) రెండు విభిన్న క్రీడలకు సంబంధించిన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి' పాట, టీజర్‌లో చరణ్ క్రికెటర్‌గా కనిపించగా, పుట్టినరోజున విడుదల చేసిన 'పెద్ది పహల్వాన్' క్లిప్‌లో ఆయన బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్, కుస్తీ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతి హాసన్‌తో రామ్ చరణ్‌కు ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉండనున్నట్టు తెలుస్తోంది. 'పెద్ది' చిత్రం తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న విడుదల కానుంది. జూన్ 3న ప్రీమియర్స్ ప్రదర్శించనున్నారు.




## 'మనీ హెయిస్ట్' ముగియలేదు..
# గ్లింప్స్‌తో సర్‌ప్రైజ్



'మనీ హెయిస్ట్' అభిమానులకు ఓటీటీ సంస్థ 'నెట్‌ఫ్లిక్స్' సర్‌ప్రైజ్ ఇచ్చింది. 'మనీ హెయిస్ట్' కొనసాగుతున్నట్టు ప్రకటిస్తూ గ్లింప్స్‌ను రిలీజ్ చేసింది. ఈ వెబ్‌సిరీస్‌లోని కీలక పాత్ర ప్రధానంగా రూపొందిన 'బెర్లిన్' సీజన్ 2 మరికొన్ని రోజుల్లో స్ట్రీమింగ్ కానున్న సందర్భంగా ఈ వివరాలు వెల్లడించడం గమనార్హం. గ్లింప్స్‌లో గత సీజన్లలోని సన్నివేశాలు చూపిస్తూ.. 'డబ్బుతో మొదలైంది. తర్వాత బంగారం. ఆ తర్వాత వెలకట్టలేని నిధి. కానీ, పోరాటం పూర్తి కాలేదు' అంటూ రాబోయే ప్రాజెక్టుపై ఆసక్తి రేకెత్తించారు మేకర్స్. మరి, 'మనీ హెయిస్ట్' కొత్త సీజన్ రాబోతోందా? ఇంకేదైనా ప్లాన్ చేశారా? తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ఈ స్పానిష్ వెబ్‌సిరీస్ అనేక భాషల్లో అనువాదమై, యువతను విశేషంగా అలరించిన సంగతి తెలిసిందే. 1.3 బిలియన్ (100 కోట్లకుపైగా) అవర్స్‌తో ఓటీటీలో సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఈ సిరీస్ మొదటి రెండు భాగాల్లో కనిపించే కీలక పాత్ర బెర్లిన్‌తో ఈ కథా నేపథ్యాన్ని విస్తరించారు. 'మనీ హెయిస్ట్'కు ముందు అతడు చేసిన మరో దోపిడీతో రూపొందిన సిరీసే 'బెర్లిన్'. ఇది 2023లో రిలీజ్ కాగా.. సీజన్ 2 ఈ నెల 15 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది.

## 'జన నాయగన్' విడుదల ఎప్పుడు?
# స్పందించిన నిర్మాత

కొంత సందిగ్ధత అనంతరం ప్రముఖ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఇక, సినీ అభిమానుల దృష్టంతా ఆయన నటించిన 'జన నాయగన్' విడుదలపైనే ఉంది. చెన్నైలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఈ మూవీ నిర్మాత కేవీఎన్‌ను మీడియా ప్రశ్నించగా స్పందించారు. "అందరూ 'జన నాయగన్' సినిమా గురించి ఆలోచిస్తున్నారు. కానీ, విజయ్ ఇప్పుడు తమిళనాడు జన నాయగన్. చాలా సంతోషంగా ఉంది. 'జన నాయగన్' సెన్సార్ సర్టిఫికెట్ కోసం ఎదురుచూస్తున్నాం. అది రాగానే విడుదల చేస్తాం. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్



సర్‌కు అభినందనలు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఆయన నెరవేరుస్తారని ఆశిస్తున్నా" అని పేర్కొన్నారు. విజయ్ హీరోగా హెచ్. వినోద్ తెరకెక్కించిన ఈ పొలిటికల్ యాక్షన్ మూవీ సెన్సార్ నిబంధనల కారణంగా విడుదల కాలేదన్న సంగతి తెలిసిందే. ఈ విషయం న్యాయస్థానాల వరకూ వెళ్లింది. దీని కోసం ప్రత్యేకంగా రివైజింగ్ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ ఇచ్చే రిపోర్టును బట్టి మూవీ రిలీజ్ డేట్ ఆధారపడి ఉంది.

# మడమ నొప్పి వేధిస్తోందా.. ఇలా చేస్తే సరి



మడమ నొప్పితో బాధపడే వారు చిన్న చిన్న వ్యాయామాలతో వాటి నుంచి రిలీఫ్ పొందొచ్చు. కొందరిలో మడమ నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. పాదం కింద పెట్టగానే భరించలేనంత నొప్పితో పాటు అడుగు తీసి అడుగు వేయటమే కష్టంగా ఉంటుంది. రెండు మూడు గంటల పాటు ఇదే పరిస్థితి ఉండొచ్చు. కొందరికైతే రోజంతా మడమ నొప్పే ఉంటుంది. ప్లాంటార్ ఫేషియైటిస్ సమస్య ఇలాగే వేధిస్తుంది. పరుగెత్తేవారు, రోజులో ఎక్కువసేపు నిలబడే పనులు చేసేవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంటుంది. దీనికి మూలం పాదం అడుగున ఎముకలకు అతుక్కొని ఉండే బిగుతైన పొర 'ప్లాంటార్ ఫేషియా'వాపు. ఈ పొర పాదం వెనక, ముందు వేళ్ల ఎముకలకు అతుక్కొని ఉంటుంది. కానీ పాదం మధ్యలో ఎక్కడా అతుక్కోదు. ఊబకాయం, కదలకుండా ఉండటం, అతి వాడకం, చదును పాదాలు, పల్చటి చెప్పుల వాడకం వంటి రకరకాల కారణాలతో అక్కడక్కడా చిరుగుతూ, మళ్లీ అతుక్కుంటూ వస్తుంటుంది. క్రమంగా దృఢంగా ఉండాల్సిన తంత్రులు క్షీణిస్తాయి. దీంతో పాదం వెనక ఎముక దగ్గర అతుక్కునే చోట వాపు తలెత్తి, నొప్పి మొదలవుతుంటుంది. దీని బారినపడ్డవారు మందులు వాడుతున్నా కొన్ని వ్యాయామాలు చేయటం మంచిది. ఇవి పిక్క, పాదం కండరాలు సాగేలా, బలోపేతమయ్యేలా చేసి.. నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

### బంతితో రుద్దటం

కుర్చీలో కూర్చుని లేదా నిల్చొని పాదం కింద చిన్న బంతిని పెట్టుకోవాలి. నెమ్మదిగా పాదాన్ని ముందుకూ వెనక్కూ 10 సార్లు కదిలించాలి. కాసేపు ఆగి మళ్లీ చేయాలి. దీంతో పాదానికి మంచి మర్దన లభిస్తుంది. బంతికి బదులు గుండ్రటి బాటిల్‌నూ వాడుకోవచ్చు. చల్లటి నీటిని నింపిన బాటిలైతే ఇంకా మంచిది. పాదం నొప్పి పుట్టనప్పుడే దీన్ని చేయాలి. బంతిని లేదా బాటిల్‌ను తగినంత ఒత్తిడితో అదమాలి. కానీ నొప్పి పుట్టేలా నొక్కకూడదు.



### మడమ దించటం

వేళ్లు, పాదం మధ్య భాగం మెట్టు మీద ఆనించి.. మడమలు గాల్లో తేలుతూ ఉండేలా నిల్చోవాలి. నెమ్మదిగా మడమలను మెట్టు అంచు కిందికి వచ్చేలా కిందికి దించాలి. ఈ సమయంలో పిక్క కండరాలు సాగుతున్న భావన కలుగుతుంది. తర్వాత నెమ్మదిగా మడమలను పైకి లేపాలి. ఇలా పది సార్లు చేసి, విశ్రాంతి తీసుకోవాలి. మరోసారి ఇలాగే చేయాలి. దీన్ని చాలా నెమ్మదిగా, కదలికలను నియంత్రణలో ఉంచుకొని చేయాలి. తూలకుండా చూసుకోవాలి. మెట్ల పక్కన రెయిలింగ్‌ను పట్టుకోవాలి.

### మడమ తిప్పటం

నేల మీద కూర్చొని, కాళ్లు స్ట్రెయిట్గా చాపాలి. ఎడమ కాలును కుడి కాలు మీద మోపాలి. కుడికాలుకు రబ్బరు బ్యాండును కట్టి, దాన్ని ఎడమ పాదం వెనక నుంచి తేవాలి. రబ్బరు బ్యాండును చేత్తో గట్టిగా పట్టుకోవాలి. కుడి పాదాన్ని నెమ్మదిగా ముందు వైపునకు చాచాలి. ఈ సమయంలో పాదం వెలుపలి వైపునకు సాగేలా చూసుకోవాలి. కాసేపు అలాగే ఉండి, యథాస్థితికి రావాలి. దీని పది సార్లు చొప్పును రెండు పర్యాయాలు చేయాలి.పాదం మరీ ఎక్కువగా నొప్పి పుట్టకుండా చూసుకోవాలి.





### కాలి వేళ్లతో తువ్వాలు చుట్టటం

కుర్చీలో తిన్నగా కూర్చోవాలి. నేల మీద తువ్వాలు పరచి, దాని మీద ఒక పాదాన్ని పెట్టాలి. కాలి వేళ్లతో తువ్వాలును పట్టుకొని, కుర్చీ వైపు మడవటానికి ప్రయత్నించాలి. దీన్ని 10 సార్ల చొప్పున రెండు పర్యాయాలు చేయాలి. పాదం మొత్తం నేలకు ఆనించి ఉంచాలి. కేవలం వేళ్లతోనే ఈ వ్యాయామం చేయాలి.



### పాదం పొర సాగదీత

కుర్చీలో కూర్చొని, ఒక కాలును మోకాలు మీదికి తీసుకురావాలి. ఒక చేత్తో మడమను, మరో చేత్తో వేళ్లను పట్టుకోవాలి. నెమ్మదిగా వేళ్లను వెనక్కి లాగాలి. ఈ సమయంలో పాదం అడుగు భాగం సాగుతున్న భావన కలుగుతుంది. వేళ్లను 20 సెకన్ల పాటు అలాగే పట్టుకొని, విశ్రాంతి తీసుకోవాలి. దీన్ని మూడు సార్లు చేయాలి. నెమ్మదిగా వేళ్లను సాగదీయాలి. ఎక్కువగా నొప్పి పుట్టకుండా చూసుకోవాలి.

### పిక్క సాగదీత

చేతులకు అందేంత దూరంలో గోడకు ఎదురుగా తిన్నగా నిల్చోవాలి. గోడ మీద చేతులను ఆనించాలి. రెండు పాదాలు నేల మీద సమతలంగా ఉండాలి. ఒక కాలును ముందుకు తెచ్చి, చేతులతో గోడను నొక్కుతూ ముందుకు వంగాలి. ఈ సమయం లో పిక్క భాగం సాగుతున్న భావన కలుగుతుంది. 20 సెకన్ల పాటు అలాగే ఉండి, యథాస్థితికి రావాలి. రెండో కాలుతోనూ ఇలాగే చేయాలి. ముందుకు వంగినప్పుడు వెనక కాలు, నడుం స్ట్రెయిట్‌గా ఉండాలి. మడమ నేల మీది నుంచి పైకి లేవకూడదు.

# రోజుకో బత్తాయి.. ఆరోగ్యానికి మేలోయి

బత్తాయిలు.. ఇవి రెగ్యులర్‌గా తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో ఎక్కువగా విటమిన్ సి ఉంటుంది. దీని వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ తగ్గిపోతాయి. వీటితో పాటు మరిన్ని లాభాలు కూడా ఉన్నాయి. వాటన్నింటి గురించి తెలుసుకుందాం.



### జీర్ణక్రియ..

బత్తాయిల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల ఎక్కువగా మనం జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. బత్తాయిల్లో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. దీంతో చాలా వరకూ క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా పోరాడతాయి. దీంతో హ్యాపీగా వీటిని తీసుకోవచ్చు. అదే విధంగా, ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ అలర్జీలను కూడా తగ్గిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల చాలా వరకూ అలర్జీలు తగ్గిపోతాయి.

### షుగర్ ఉన్నవారికి..

షుగర్ ఉన్నవారు బత్తాయి జ్యూస్ తాగడం చాలా ముఖ్యం. ఇందులో తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి, వీటిని తీసుకోవడం వల్ల చాలా వరకూ ఉపయోగం ఉంటుంది.

### బరువు..

బరువు తగ్గాలనుకునేవారు కేలరీలను తక్కువగా తీసుకోవాలి. పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ఆ రెండు కూడా ఈ బత్తాయిల వల్ల సాధ్యం. బత్తాయిల్లో కేలరీలు తక్కువగానూ, పీచుపదార్థాలు ఎక్కువగానూ ఉంటాయి. దీని వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి బరువు కూడా అదుపులో ఉంటుంది.

### గుండెకు ఆరోగ్యం..

బత్తాయిలు తినడం వల్ల గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దీనికోసం ఇందులోని విటమిన్ సి, ఫైబర్ హెల్ప్ చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తినాలి. దంత సమస్యలు.. బత్తాయిల్లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తింటే ఆ పీచు పదార్థం కారణంగా దంత సమస్యలు దూరమవుతాయి. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తీసుకోండి.

# ఇన్వర్టర్ వాడుతున్నారా.. జాగ్రత్తలు తప్పనిసరి

**సమ్మర్ వచ్చేసింది. ఈ సీజన్‌లో విద్యుత్ వాడకం ఎక్కువగా ఉంటుంది. అలాగే కరెంట్ కోతలు కూడా ఉంటాయి. అందుకే చాలామంది ఇన్వర్టర్‌ను తెచ్చుకుంటారు. కరెంట్ లేనప్పుడు దీనిని వాడుతారు. అయితే, ఇంట్లో ఇన్వర్టర్‌ని ఉపయోగిస్తున్నప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**

- ఇన్వర్టర్ వైరింగ్‌ని చెక్ చేయాలి. వైరింగ్‌లో ఏదైనా లోపం ఏర్పడితే ఇన్వర్టర్ త్వరగా పాడవుతుంది. అందుకే వైరింగ్‌ను తరచుగా చెక్ చేస్తూ ఉండాలి. వదులుగా ఉన్న కనెక్షన్లను గట్టిగా బిగించాలి. అవసరమైతే దెబ్బతిన్న వైర్లను మార్చుకోవాలి.
- ఇన్వర్టర్‌ను సర్వీసింగ్ చేయాలి .వేసవిలో దానిపై ఎక్కువ లోడ్ పడుతుంది. తరచుగా సర్వీసింగ్ చేయడం వల్ల ఎటువంటి సమస్యలు ఉండవు. సర్వీసింగ్‌లో ఇన్వర్టర్‌ను శుభ్రపరచడం, ఆయిల్ మార్చడం, ఇతర అవసరమైన పనులు చేస్తూ ఉండాలి. ఇన్వర్టర్‌ను వెంటిలేషన్ ఉన్న పొడి ప్రదేశంలో పెట్టాలి. సూర్యకాంతి పడని చోట పెట్టాలి. గాలి సులభంగా అందేవిధంగా ఉండాలి. చుట్టూ తగినంత స్థలం ఉండాలి. ఇన్వర్టర్‌ను ఎప్పుడూ ఓవర్ లోడ్ చేయవద్దు. అవసరమైన మేరకే వాడాలి. ఇన్వర్టర్‌ను స్విచాఫ్ చేస్తున్నప్పుడు దీంతో నడిచే అన్ని ఎలక్ట్రానిక్స్‌ను ఆఫ్ చేయాలి. ఇన్వర్టర్ దగ్గర మండే పదార్థాలను ఉంచొద్దు.

ఇన్వర్టర్ బ్యాటరీని చెక్ చేస్తూ ఉండాలి ఇన్వర్టర్‌లో బ్యాటరీ అత్యంత ముఖ్యమైన భాగం. వేసవిలో బ్యాటరీ త్వరగా పాడైపోయే అవకాశాలు ఉంటాయి. బ్యాటరీలో ఉండే నీటిని తరచుగా చెక్ చేస్తూ ఉండాలి. అవసరమైతే నీటిని మార్చుతూ ఉండాలి. బ్యాటరీ టెర్మినల్స్ శుభ్రం చేస్తూ ఉండాలి. బ్యాటరీ ఛార్జింగ్ సామర్థ్యాన్ని పరిశీలిస్తూ ఉండాలి.



# రేపటి నుంచే జనగణన షురూ!




* **క్షేత్రస్థాయి విధులకు సర్వం సిద్ధం..**
  **సిబ్బందికి సామగ్రి పంపిణీ**

*బడంగ్‌పేట్, మే 10: భారత శక్తి
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జనాభా లెక్కల సేకరణకు (సెన్సస్) ఏర్పాట్లు పూర్తయ్యాయి. మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం జరిగిన పర్యవేక్షకులు (సూపర్వైజర్లు), గణనదారుల (ఎన్యుమరేటర్ల) సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య కీలక ఆదేశాలు జారీ చేశారు.

* **సన్నద్ధమైన అధికార యంత్రాంగం:**

జనగణన విధులకు సంబంధించి ఎన్యుమరేటర్ల తుది జాబితా ఇప్పటికే సిద్ధమైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు కార్యాలయానికి హాజరైన సిబ్బందికి విధి నిర్వహణకు కావాల్సిన కీలక పత్రాలను అందజేశారు.

> నియామక పత్రాలు: విధుల్లో చేరడానికి అవసరమైన ఉత్తర్వుల కాపీలు.
> పటం గుర్తింపు: క్షేత్రస్థాయిలో ఇళ్లను గుర్తించేందుకు వీలుగా హౌసింగ్ లిస్ట్ బ్లాక్ (HLB) మ్యాప్‌లు.
> గుర్తింపు కార్డులు: విధుల్లో ఉన్నప్పుడు ప్రజలకు చూపించేందుకు ఐడీ కార్డుల పంపిణీ.

* **ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ**

ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, సోమవారం (మే 11) నుంచే క్షేత్రస్థాయి విధులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి నిక్కచ్చిగా వివరాలు సేకరించాలని సూచించారు. "జనగణన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, అత్యంత సమర్థవంతంగా పూర్తి చేయాలి" అని ఆయన ఆదేశించారు.

**పాల్గొన్న అధికారులు:**

ఈ సమీక్షలో గణాంక అధికారులు (స్టాటిస్టికల్ ఆఫీసర్లు) ఎం.డి. సాహిల్, విజయ్, శివతో పాటు సహాయ కమిషనర్లు (AMCs), కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. నిర్ణీత సమయంలోగా లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు పేర్కొన్నారు.




## సెల్ఫ్ ఎన్యూమరేషన్ కొరకు అవగాహన 2 కే రన్

ఎల్బీనగర్, మే 10 (భారత శక్తి): తొలి దశ జనగణన నేటి నుండి జూన్ 9 వరకు నిర్వహించడం జరుగుతుంది. దాని సందర్భంగా హయత్ నగర్ సర్కిల్ పరిధిలో వివేకానంద పార్క్, వనస్థలిపురం నందు వాకర్లకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడంతో పాటు వివేకానంద పార్క్, వనస్థలిపురం నుండి రెడ్ వాటర్ ట్యాంక్ వరకు మరియు రెడ్ వాటర్ ట్యాంక్ నుండి వివేకానంద పార్క్, వనస్థలిపురం వరకు 2 కిలోమీటర్ల 2 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చార్జ్ జనగణన అధికారి & ఇన్చార్జ్ డిప్యూటీ కమిషనర్ దినేష్ సింగ్, ఇంచార్జి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నర్సింగ్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు అసిస్టెంట్ ఇంజనీర్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సాయి తరుణ్, లక్ష్మీ దీపక్, టాక్స్ ఇన్స్పెక్టర్స్ సుధాకర్, నాగయ్య, ఆయూబ్ ఖాన్, జాహీద్, ఆంజనేయులు, బిల్ కలెక్టర్లు శివరాజ్, విశ్వజిత్ రెడ్డీ, శిరీష యాదవ్, అర్చన, మహేష్, శానిటరీ జవాన్లు, శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు మరియు రిసోర్స్ పర్సన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆంధ్ర కేసరి కాలనీలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ పనులు

* **సుమారుగా 20 లక్షల బడ్జెట్‌తో డ్రైనేజీ పైప్ లైన్ల నిర్మాణం**
* **ఇసుక అనేదే లేకుండా నాసి రకం కంకర చూర్ణం వాడకం**
* **పై అధికారిని ప్రశ్నిస్తే.. వ్యంగంగా సమాధానం...**
* **ప్రజలను మోసం చేస్తున్న జీబీపై చర్యలకు డిమాండ్**

ఎల్బీనగర్, మే 10 (భారత శక్తి): జలమండలి కేటాయిస్తున్న మురుగు నీళ్ళ పైపులైన్ల మరమ్మత్తుల పనులకు కేటాయించిన డబ్బులను పక్కదారి పట్టించి నిధులను దుర్వినియోగం చేస్తున్న మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లు. జలమండలి శాఖ మురుగు నీరు పారే డ్రైనేజీ పనులను చాలా శ్రద్ధగా చేయాల్సిన కాంట్రాక్టర్ అశ్రద్ధ వహిస్తూ, డబ్బులు దండుకుంటున్న కోణం. ఎల్బీనగర్ నియోజకవర్గం, హయత్ నగర్ జలమండలి డివిజన్ వనస్థలిపురం సంపూర్ణ థియేటర్ ఆంధ్ర కేసరి కాలనీలో సుమారుగా 20 లక్షలు పెట్టి జలమండలి నిర్మిస్తున్న డ్రైనేజీ లైన్లు ఇసుక అనేది లేకుండా నాసి రకం సిమెంట్ తో, కంకర డస్ట్ కలిపి ఏ 4 గ్రేడ్ క్వాలిటీ నాసి రకం సిమెంట్ ఇటుకలు వాడుతూ, ప్రజల సొమ్ము దుర్వినియోగపరుస్తూ కడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు. నాసి రకంతో గుడ్డు ఆకారంతో కడుతున్న ఈ పైపు లైన్లు ఏదైనా పెద్ద వాహనం దానిపై నుండి వెళితే,కింద ఉన్న డ్రైనేజీ ఇటుకలు పగిలి మళ్ళీ ప్రజలకు, వాహనదారులకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ విషయమై పై అధికారిని సంప్రదించగా, ఎగతాళిగా సమాధానం ఇవ్వడం గమనార్హం. లక్షల రూపాయలు ప్రజా సొమ్ము ఖర్చు పెడుతూ,కాలనీ వాసులు ఈ నాణ్యత లేని పనులను చూసి, ప్రజలనే మోసం చేస్తున్న ఇలాంటి జీబీ కాంట్రాక్టర్ల మీద కఠిన చర్యలు





తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తూ,జిబి కాంట్రాక్టర్ ముసుగులో ఉన్న క్లాస్ ఫైవ్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్. ప్రతి సెక్షన్లో పనులు చేస్తా అని తలదూరుస్తూ మెయింటెనెన్స్ పనులను చేస్తూ అధికారులను వంచన చేస్తూ ఇలాంటి నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్ ని తక్షణమే బ్లాక్ లిస్టులో పెట్టి అతను చేసిన పనులను ఎంక్వయిరీ చేయాలని ఇరుగుపొరుగు వారు అభిప్రాయం తెలియపరుస్తున్నారు.



## స్వంత ఖర్చులతో బోరు మోటార్ అందజేసిన
## వార్డ్ మెంబర్ ఏయ్యు భాస్కర్

దుబ్బాక, మే 10 (భారత శక్తి) : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామంలోని 6వ వార్డు మెంబర్ ఏయ్యు భాస్కర్ తన స్వంత ఖర్చులతో కాలనీ ప్రజలకు బోరు మోటార్ అందజేశారు. దీంతో కాలనీలో నెలకొన్న నీటి సమస్యకు తాత్కాలిక ఉపశమనం లభించిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి సహాయం చేస్తున్న వార్డ్ మెంబర్ ఏయ్యు భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఆయన నెరవేర్చుకుంటూ వస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. వార్డ్ మెంబర్ గా గెలిచిన మరుసటి రోజే వార్డులోని విద్యుత్ దీపాలను స్వంత ఖర్చులతో మరమ్మతులు చేయించి ప్రజల ప్రశంసలు పొందారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే
# మల్లేశం ప్రాణం తీసింది

* **రూ.ఐదువేలు ఆర్థిక సహాయం**
* **బాధిత కుటుంబానికి అండగా వంగ రాజేశ్వర్ రెడ్డి**

సిద్దిపేట, మే 10 (భారత శక్తి) : సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం కస్తూర్‌పల్లి గ్రామానికి చెందిన పరమాల మల్లేశం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటనపై వంగ రాజేశ్వర్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా గ్రామస్తులు గత నాలుగేళ్లుగా గ్రామంలో తీవ్ర విద్యుత్ సమస్యలు కొనసాగుతున్నాయని, పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో విద్యుత్ వైర్లు, లోపభూయిష్టమైన లైన్లు ప్రజలకు ప్రాణహానిగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయం పై స్పందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలోని



విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఇకపై ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రజల ప్రాణ భద్రత విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలి" అని అన్నారు.

# ఎల్బీనగర్ 'సరూర్'నగర్ సర్కిల్లో పన్నుల మాయ!

* **నిబంధనలు 'నీరు'.. వసూళ్లలో 'జోరు'**
* **రికార్డుల్లో మాయాజాలం: ప్రభుత్వ ఖజానాకు కోట్లలో గండి**
* **ప్రజయ్ ప్రిన్స్‌టన్ టవర్స్.. 'లక్షల' మాయ!**
* **మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ టాక్స్ అధికారిని రాధిక గుప్తా ఐ.ఏ.ఎస్ ఏం.. చేస్తున్నట్లు...!**
* **మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి మున్సిపల్ సెక్రెటరీ రంజన్ దృష్టి సారించాలి..**




సరూర్ నగర్, మే 10(భారత శక్తి) : మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ లో ఎల్బీనగర్ జోన్ అత్యంత కీలకమైనది, ఈ జోన్ లో నాలుగు సర్కిల్లు, వాటిలో ముఖ్యమైనది సరూర్నగర్ సర్కిల్ ఈ సర్కిల్ కు ప్రధాన అధికారి డిప్యూటీ కమిషనర్, భువనగిరి శ్రీనివాస్ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కూడా మిగతా సర్కిళ్లకు డిప్యూటీ కమిషనర్ లేకపోవడం ఈ అధికారినే ఇన్చార్జ్ కమిషనర్ గా కొనసాగించడం ఆయన గారికి ఆడింది ఆట పాడింది పాటగా నడుస్తోంది.. అవినీతి బాగోతంలోకి తొంగి చూస్తే... నిబంధనల ప్రకారం వసూలు కావాల్సిన పన్ను.. అధికారుల కనుసన్నల్లో దారి తప్పుతోంది. నిక్కచ్చిగా ఖజానాకు చేరాల్సిన కోట్ల రూపాయల ఆదాయం, ప్రైవేటు వ్యక్తుల జేబుల్లోకి మళ్లుతోంది. సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో ప్రాపర్టీ ట్యాక్స్ (ఆస్తి పన్ను) వ్యవహారంలో జరుగుతున్న అక్రమాలు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి. రికార్డుల మాయాజాలంతో బడా కమర్షియల్ భవనాలకు పన్ను రాయితీలు కల్పిస్తూ, సర్కారు ఆదాయానికి గండికొడుతున్న తీరు విస్తుగొలుపుతోంది.

* **ప్రజయ్ ప్రిన్స్‌టన్ టవర్స్.. 'లక్షల' మాయ!**

ప్రధాన వాణిజ్య భవనమైన ప్రజయ్ ప్రిన్స్‌టన్ టవర్స్‌కు సంబంధించి వెలుగు చూస్తున్న గణాంకాలు అధికారుల లాలూచీని స్పష్టం చేస్తున్నాయి.

> కేసు 1 (PTIN: 1031123514): ఈ భవనానికి ఏడాదికి రూ. 7,21,074 పన్ను చెల్లించాలి. 2025 మార్చిలో 'వేకెన్సీ రెమిషన్' (ఖాళీగా ఉన్నందుకు రాయితీ) పేరుతో రూ. 3,67,748 చెల్లించారు. అయితే, 202526 ఆర్థిక సంవత్సరానికి పూర్తిగా పన్ను మాయం, 202627 ఆర్థిక సంవత్సరానికి గాను కేవలం రూ. 1,54,598 మాత్రమే బకాయిగా చూపిస్తున్నారు. అంటే, రెండు ఏళ్లకు కలిపి సుమారు రూ. 12.87 లక్షల ఆదాయం గాల్లో కలిసింది.

> కేసు 2 (PTIN: 1031123110):* ఇక్కడ అక్రమం మరింత భారీగా ఉంది. ఏడాదికి రూ. 30,73,044 పన్ను ఉండగా, 2025 26 ఆర్థిక సంవత్సరానికి టాక్స్ వసూలు చేయలేదు, 202627 ఆర్థిక సంవత్సరానికి గాను బకాయిగా కేవలం రూ. 2.98 లక్షలు మాత్రమే రికార్డుల్లో కనిపిస్తోంది. దీనివల్ల గత రెండేళ్లలో సుమారు రూ. 58.47 లక్షల నష్టం ప్రభుత్వానికి వాటిల్లింది.




డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ ఇన్చార్జిఎంసి బాబురావు పై చర్యలు ఎక్కడ..!

దిల్‌సుఖ్‌నగర్ మెయిన్ రోడ్డులోని కోణార్క్ థియేటర్ ఎదురుగా (డోర్ నం: 13911, 12) ఓ భారీ వాణిజ్య సముదాయంలో భారీగా ఆస్తి పన్ను ఎగవేత జరుగుతోందని , ఐదు అంతస్తుల ఈ భవనంలో ఏడాదిగా వ్యాపారాలు సాగుతున్నా, అధికారులు కేవలం రూ. 1.01 లక్షల పన్ను మాత్రమే వసూలు చేస్తున్నారు. వాస్తవానికి ఇది రూ. 10 లక్షలు దాటాలని, అధికారుల అండతోనే 90% పన్ను ఎగవేత సాగుతోందని గతంలో పత్రికల్లో కథనాలు వచ్చినా సరూర్‌నగర్ సర్కిల్ అధికారులు రీఅసెస్మెంట్ చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అవినీతి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు..

**డిప్యూటీ అండ.. వసూళ్ల దండా!**

ఈ అక్రమాల్లో రెవెన్యూ విభాగం పాత్ర ప్రత్యక్షంగా కనిపిస్తోంది. సరూర్ నగర్ డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ మకత్ లాల్‌తో కలిసి సాగిస్తున్న ఈ వ్యవహారాలు మున్సిపల్ సర్కిల్‌లో బహిరంగ రహస్యమే. గతంలో గడ్డిఅన్నారం పరిధిలోని కమర్షియల్ భవనాల రీఅసెస్‌మెంట్ల విషయంలోనూ ఇదే తరహాలో భారీగా ముడుపులు అందినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పుడు ఇన్‌చార్జ్ ఏఎమ్మెసీ బాబురావుతో కలిసి సాగించిన 'దందా'పై ఇప్పటికీ విచారణ పెండింగ్‌లో ఉన్నా, అధికారుల కొరత సాకుతో వారిని అదే స్థానాల్లో కొనసాగించడం విస్మయానికి గురిచేస్తోంది.

> **పర్యవేక్షణ శూన్యం.. ఎక్కడ ఐఏఎస్ అధికారులు?**

మున్సిపల్ కార్పొరేషన్ (MMC)లో ఉన్నత స్థాయి స్థానాల్లో ఐఏఎస్ అధికారులు ఉన్నప్పటికీ, కింది స్థాయిలో జరుగుతున్న ఈ బాగోతాలు వారి కంటికి ఆనకపోవడం గమనార్హం.

> నిఘా వైఫల్యం: పన్ను వసూళ్లలో సాఫ్ట్‌వేర్ లోపాలను ఆసరాగా చేసుకుని రికార్డులను తారుమారు చేస్తున్నా ఎందుకు పసిగట్టలేకపోతున్నారు?

**విచారణలో జాప్యం:**

అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నా, విజిలెన్స్ లేదా ఏసీబీ విచారణకు ఆదేశించకపోవడం వెనుక ఉన్న 'అదృశ్య హస్తం' ఎవరిది?

**విచారణ జరపాల్సిందే!**

సామాన్యుడు ఇంటి పన్ను చెల్లించకపోతే జరిమానాలు వేసే అధికారులు, కోట్లాది రూపాయల పన్ను ఎగ్గొడుతున్న బడా వ్యాపారులకు ఎందుకు వత్తాసు పలుకుతున్నారని పౌర సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరిపి, అవినీతికి పాల్పడిన డిప్యూటీ కమిషనర్, సంబంధిత ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఖజానాకు జరిగిన నష్టాన్ని సదరు అధికారుల నుంచే రికవరీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

హైదరాబాద్, మే 10 (భారత శక్తి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా తెలంగాణలో సుమారు రూ. 9,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

* **ప్రధాని ప్రారంభించిన, శంకుస్థాపన చేసిన కీలక ప్రాజెక్టుల వివరాలు ఇవి:**

హైదరాబాద్‌పనాజీ ఎకనామిక్ కారిడార్: ఇందులో భాగంగా సూరారం నుంచి మహబూబ్‌నగర్ వరకు రూ. 3,180 కోట్లతో 84 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు.
కాజీపేటవిజయవాడ మల్టీట్రాకింగ్: ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 1,200 కోట్లతో నిర్మించిన 118 కిలోమీటర్ల రైల్వే లైన్లను జాతికి అంకితం చేశారు. కాజీపేట రైల్ అండర్ బైపాస్: కాజీపేట జంక్షన్‌లో రైళ్ల రాకపోకలను సులభతరం చేసేందుకు రూ. 2,300 కోట్లతో నిర్మించిన 21 కిలోమీటర్ల బైపాస్‌ను ప్రారంభించారు. గ్రీన్‌ఫీల్డ్ పీఓఎల్ టెర్మినల్: మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలో నిర్మించిన గ్రీన్‌ఫీల్డ్ పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ (పీఓఎల్) టెర్మినల్‌ను ప్రారంభించారు.
పీఎం మిత్ర పార్క్: వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో రూ. 1,700 కోట్లతో ఏర్పాటు చేయనున్న పీఎం మిత్ర పార్కుకు శంకుస్థాపన చేశారు.

**ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. "నేటి భారత్ 'రిఫార్మ్స్ ఎక్స్‌ప్రెస్' మీద నడుస్తోంది. అదే సమయంలో ఆధునిక మౌలిక సదుపాయాలను కూడా వేగంగా నిర్మిస్తోంది. ఈ రోజు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయి, తెలంగాణ కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తాయి" అని మోదీ అన్నారు. "ఒకప్పుడు ప్రపంచంలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పుడు, మన టెక్స్‌టైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు వరంగల్‌లోని పీఎం మిత్ర పార్క్ దేశంలో టెక్స్‌టైల్ విప్లవాన్ని వేగవంతం చేస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. "గత 12 ఏళ్లుగా ఆధునిక కనెక్టివిటీకి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు... ఇలా ప్రతి రవాణా మార్గంపై అపూర్వమైన పెట్టుబడులు పెడుతున్నాం. గత 11 ఏళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ రెట్టింపు అయింది. కేవలం జాతీయ రహదారుల కోసమే సుమారు రూ. 1.75 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టాం" అని వివరించారు. రైల్వే బడ్జెట్‌పై మాట్లాడుతూ, "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్ రూ. 1,000 కోట్ల కంటే తక్కువగా ఉండేది. కానీ నేడు ఒక్క తెలంగాణకే ఈ ఏడాది రూ. 5,500 కోట్ల బడ్జెట్ కేటాయించాం. ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 50,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి" అని తెలిపారు. ప్రపంచంలో ఇంధన భద్రత ప్రాముఖ్యత పెరిగిందని, అందుకే తమ ప్రభుత్వం దీనిపై భారీగా పెట్టుబడులు పెడుతోందని చెప్పారు. సౌరశక్తిలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. "ఈ మౌలిక సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు పెట్టుబడి పెడుతోంది. ఇది తెలంగాణ యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. తెలంగాణలోని ప్రతి కుటుంబ సభ్యుని కలలను నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం మరింత వేగంతో పని చేస్తుందని హామీ ఇస్తున్నాను" అని ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు.



## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తుల..

హైదరాబాద్, మే 10 (భారత శక్తి): వరుసగా సెలవులు రావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. దీంతో ఆలయ పరిసరాలు మొత్తం ఆధ్యాత్మిక సందడితో కళకళలాడుతున్నాయి. ఉచిత దర్శనం కోసం వచ్చిన భక్తులకు సుమారు రెండు గంటలకుపైగా సమయం పట్టిందని, ప్రత్యేక దర్శనానికి దాదాపుగా గంట సమయం పడుతోందని ఆలయ అధికారులు వివరించారు.




## చోరీ కేసుల్లో పాత నేరస్థుడు అరెస్ట్

* **వివరాలు వెల్లడించిన టూ టౌన్ సీఐ ఉపేందర్**

సిద్దిపేట, మే 10 (భారత శక్తి): సిద్దిపేట పట్టణంలోని కరీంనగర్ రోడ్డులో ఉన్న "బాబా కమ్యూనికేషన్ అండ్ మొబైల్ షాప్"లో జరిగిన చోరీ కేసును టూ టౌన్ పోలీసులు ఛేదించారు. ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ ఉపేందర్ మాట్లాడుతూ, నిందితుడు శివరాత్రి దివాకర్ (26), వడ్డెర, ఖాతా గ్రామం, నంగునూరు మండలానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుండి రూ.12,800 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ నెల 9వ తేదీన షాప్ యజమాని ఇంటికి వెళ్లిన సమయంలో షాప్ షట్టర్‌ను తెరిచి లోపలికి ప్రవేశించిన నిందితుడు కౌంటర్‌లో ఉన్న రూ.14 వేల నగదును అపహరించినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. అదేవిధంగా ఈ నెల 8వ తేదీన రాజగోపాల్పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాతా గ్రామంలో ఓ ఇంట్లో చోరీ చేసి రూ.2 వేల నగదు, ఒక వెండి కాలి పట్టీని దొంగిలించినట్లు నిందితుడు విచారణలో ఒప్పుకున్నాడని తెలిపారు. ఈ రెండు కేసులను పోలీసులు ఛేదించినట్లు వెల్లడించారు. నిందితుడిపై గతంలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 20 చోరీ కేసులు నమోదై ఉన్నట్లు సీఐ ఉపేందర్ తెలిపారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు



## వైభవంగా యశ్వంత్ రెడ్డి సిరి సౌమ్య రెడ్డిల వివాహం

* **నూతన వధూవరులను ఆశీర్వదించిన పారిజాత నర్సింహారెడ్డి**

బడంగ్పేట్, మే 10 (భారత శక్తి) : మన్నెగూడలోని బి.ఎం.ఆర్. సార్థ కన్వెన్షన్ హాల్ ఆదివారం ఒక వేడుకకు వేదికైంది. ధూళిపాళ్ల కృష్ణారెడ్డి కుమారుడు యశ్వంత్ రెడ్డి, సిరి సౌమ్య రెడ్డిల వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు టి.పి.సి.సి. ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి' హాజరయ్యారు. కల్యాణ వేదికపై నూతన వధూవరులను కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

## తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం..

చెన్నై, మే 10 (భారత శక్తి): తమిళనాడు రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయం మొదలైంది. సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత సి. జోసెఫ్ విజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ ఉదయం 10 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, విజయ్‌తో ప్రమాణం చేయించారు. ఈ చారిత్రక ఘట్టంతో, దాదాపు 59 సంవత్సరాల తర్వాత తమిళనాడుకు ఒక ద్రావిడేతర ముఖ్యమంత్రి లభించినట్లయింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్, పార్టీ నేత తమిళిసై సౌందరరాజన్‌తో పాటు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. విజయ్ తల్లిదండ్రులు ఎస్.ఏ. చంద్రశేఖర్, శోభా చంద్రశేఖర్ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారానికి ముందు, తన మంత్రివర్గ సహచరులను విజయ్ గవర్నర్‌కు పరిచయం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ, బరిలోకి దిగిన తొలిసారే 108 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్ వంటి మిత్రపక్షాల మద్దతుతో, 234 మంది సభ్యులున్న అసెంబ్లీలో 120 మంది ఎమ్మెల్యేల బలంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటు చేశారు.

## ఎప్పటికీ పార్టీ తలవంచే పని చేయను.. కంటతడి పెట్టిన బండి సంజయ్

హైదరాబాద్, మే 10 (భారత శక్తి): పార్టీ తలవంచే పని తాను ఎప్పుడూ చేయనని, రాజకీయంగా తనను ఎదుర్కోలేకే తప్పుడు ఆరోపణలకు పాల్పడుతున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆవేదన చెందారు. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మోదీ సభలో ఆయన ప్రసంగించారు. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన కంటతడి పెట్టుకున్నారు. జై శ్రీరాం అంటే కాంగ్రెస్ నేతలు భయపడుతున్నారు. ఆరు గ్యారంటీలు అమలు గాలికొదిలేశారు. మా ధర్మాన్ని కించపరిస్తే ఊరుకోం. రాముడిని అవమానిస్తే సహించం. సనాతన ధర్మం కోసం మేం పని చేస్తున్నం. తప్పు చేసేవారిని వదిలిపెట్టం. పశ్చిమ బెంగాల్ లో బీజేపీ అంత ఈజీగా గెలవలేదు. ప్రతిఒక్క కార్యకర్త, నాయకులు కష్టపడితేనే ఫలితాలు సానుకూలంగా వచ్చాయి. నిధులు ఇచ్చేది మనం, అభివృద్ధి చేసేది మనం. భయపడడానికి నేను ఫామ్‌హౌజ్‌లో ఎలుకను కాదు. తండ్రి పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి రాలేదు అని బండి పేర్కొన్నారు.

## రాష్ట్రంలో 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధి: కిషన్ రెడ్డి

తెలంగాణలో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసుకుంటున్నామని, ఇప్పటికే చర్లపల్లి రైల్వే స్టేషన్ ను పూర్తి చేసుకున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ స్టేషన్‌ను రూ. 200 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని.. త్వరలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టులా మారుతుందని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ (HICC) లో ప్రధాని మోదీ పాల్గొన్న సమావేశంలో ఆయన ప్రసంగించారు. మోదీ సహకారంతో తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. చాలా రోజుల తర్వాత మోదీ తెలంగాణకు వచ్చారని.. ఈ సందర్భంగా రూ.9,400 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించుకున్నామని పేర్కొన్నారు. వరంగల్‌లోని పీఎం మిత్ర పార్కు ప్రారంభోత్సవం, జహీరాబాద్‌లో పారిశ్రామిక ప్రాంతానికి ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. మూడేళ్ల క్రితమే ఆర్ఆర్ఆర్ పనులకు కేంద్రం అనుమతించిందన్నారు. త్వరలోనే ఆ పనులు ప్రారంభించుకుంటామని వివరించారు. 2014 వరకు 2,400 కిలో మీటర్ల హైవేలు ఉంటే ఈ 11 ఏళ్లలో 2,600 కి.మీ. హైవేలు అభివృద్ధి చేసుకున్నామని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత రాజకీయాలను పక్కన పెట్టి తెలంగాణ అభివృద్ధికి పాటుపడుదాం. దేశంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాష్ట్ర అభివృద్ధికి, దేశ అభివృద్ధిలో ఎలాంటి వివక్ష లేకుండా పని చేస్తున్నాం. మోదీ హయాంలో 2047 వికసిత్ భారత్‌ను సాకారం చేసుకోవాలి. ఇందుకోసం అన్ని రాష్ట్రాలు సమాంతరంగా అభివృద్ధి చెందాలి. రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహాయసహకారాలతో పని చేస్తం అని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## ఏడాది పాటు బంగారం కొనొద్దు.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు..!

హైదరాబాద్, మే 10 (భారత శక్తి): ప్రజలు ఏడాది పాటు బంగారం కొనుగోళ్లు చేయొద్దని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఇరాన్, ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం దేశంపై పడుతోందన్నారు. చాలా దేశాల్లో యూరియా బస్తా రూ.3వేలు ఉందని, భారత్‌లో మాత్రం రూ.300లోపు మాత్రమే ఉందని గుర్తు చేశారు ప్రధాని మోదీ. కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులో సమస్యలు వచ్చాయని, పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. ధరల భారాన్ని దేశ ప్రజల భారత దేశ ప్రజలపై పడకుండా చూశామన్నారు. పశ్చియాసియా యుద్ధ ప్రభావం దేశంపై తీవ్రంగా ఉందన్నారు. రెండు నెలల నుంచి ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గడ్డు కాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, దుబారా ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దీర్ఘకాలంలో పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని మనం తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు. రైల్వేరంగంలో డీజిల్ వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తున్నామన్నారు.



దేశంలో ఎలక్ట్రికల్ వాహనాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సమీప భవిష్యత్‌లో పెట్రోల్, డీజిల్ అవసరం మనకు భారీగా తగ్గుతుందన్నారు. పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గిస్తే విదేశీ మారకద్రవ్యం మిగులుతుందన్నారు. ప్రజలు సొంత వాహనాలకు బదులుగా మెట్రోలు, బస్ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. వీలైనంత వరకు పెట్రోల్, డీజిల్‌ను పరిమితంగా వినియోగించాలని కోరారు. వర్క్ ఫ్రం హోం, ఆన్‌లైన్ మీటింగ్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మధ్య తరగతి ప్రజలు దుబారా ఖర్చులను తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేశారు. దుబారా ఖర్చులు తగ్గించాలని, ఆడంబరాలకు పోడకూడదన్నారు.

**ఇది దేశ విధానం..**

అంతర్జాతీయ పరిస్థితుల వల్ల బంగారం ధరలు పెరుగుతున్నాయని, బంగారం కొనుగోళ్లను మనం తగ్గించుకోవాలని కోరారు. బంగారం దిగుమతులు తగ్గిస్తే విదేశీమారక ద్రవ్యం పెరుగుతుందన్నారు. పండగలు, శుభకార్యాలకు బంగారం కొనుగోళ్లను తగ్గించుకోవాలన్నారు. ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేద్దామన్నారు. విదేశీ డెస్టినేషన్ మ్యారేజ్‌లను తగ్గించుకోవాలని కోరారు. అలాగే, విదేశీ పర్యటనలు సైతం తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వంటనూనెల్లో స్వయం సంవృద్ధి సాధించాలన్నారు. ఎరువుల వినియోగం తగ్గించి భూసారాన్ని కాపాడాలన్నారు. మనం ఇంట్లో వాడే వస్తువులను ఒకసారి పరిశీలించాలని, మన నిత్యావసర వస్తువులను విదేశాల నుంచి వచ్చినవేనన్నారు. అన్నింటి దిగుమతులపైనే ఆధారపడితే దేశాభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. స్వదేశీ వస్తువులను వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయాలని కోరారు. స్వదేశీ అనేది కేవలం బీజేపీ నినాదం కాదని, ఇది దేశ విధానమన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం..! తెలంగాణలో రెండురోజులు వానలే..|

హైదరాబాద్, మే 10 (భారత శక్తి): బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, ఈ మేరకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణశాఖ తెలిపింది. రాబోయే 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడన వ్యవస్థ ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. మన్నార్ గల్ఫ్‌తో పాటు దాని సమీపంలోని శ్రీలంక ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో అల్పపీడనం ఏర్పడనుందని పేర్కొంది. ప్రస్తుతం ఈ ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి సుమారు 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి స్థిరంగా కొనసాగుతోందని, ఇది మరింత బలపడితే అల్పపీడనంగా మారే అవకాశముందని వాతావరణశాఖ అంచనా వేసింది.



# నాగోల్ సర్కిల్లో టౌన్ ప్లానింగ్ అక్రమాలు: పన్నుల చౌర్యం







- అనుమతి రెసిడెన్షియల్.. నిర్మాణం కమర్షియల్ కాంప్లెక్స్,
- నాగోల్ హైవేపై యథేచ్ఛగా అక్రమ కట్టడాలు!
- నోటీసులు ఇచ్చి ముడుపులు అందుకుని చేతులు దులుపుకుంటున్న సిబ్బంది..!
- మున్సిపల్ ఖజానాకు భారీ గండి.. నిబంధనలు గాలికి వదిలేసిన అధికారులు
- *ఫైర్ సేఫ్టీ సున్నా - ప్రాణాపాయ స్థితిలో స్థానికులు
- ఈ అక్రమ నిర్మాణ అనుమతులు క్యాన్సల్ చేసి బిల్డింగ్ సీజ్ చేయాలి :స్థానికుల డిమాండ్..!
- మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, హైడ్రా రంగనాథ్ మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించాలి..




ఎల్బీనగర్, నాగోల్, మే 10 (భారత శక్తి) : ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన ప్రభుత్వ యంత్రాంగం నిద్రపోతోందా? లేక అక్రమ కట్టడాల వెనుక ఉన్న 'ముడుపుల' మత్తులో ఉందా? నాగోల్ఎల్బీనగర్ ప్రధాన రహదారిపై వెలుస్తున్న ఓ భారీ కమర్షియల్ కాంప్లెక్స్ ఉదంతం చూస్తుంటే అధికారులు అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న తీరు స్పష్టంగా అర్థమవుతోంది. నివాస అవసరాల కోసం అనుమతులు పొంది, నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ సముదాయాలు నిర్మించడమే కాక, అదనపు అంతస్తులతో భద్రతను పణంగా పెడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

**నిబంధనల ఉల్లంఘన - పన్ను ఎగవేత**

> అక్రమ నిర్మాణం యొక్క వివరాలు:

> సాయి నగర్ కాలనీలోని ప్లాట్ నంబర్ 7లో నిర్మించిన ఈ భవనం (అనుమతి సంఖ్య: 4041/GHMC/LBN/2022BP), అధికారుల కళ్లు గప్పి మున్సిపల్ ఖజానాకు లక్షల్లో పన్ను ఎగవేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

> గృహ నిర్మాణం పేరుతో వ్యాపారం: 2022లో ఐదు అంతస్తుల గృహ నిర్మాణానికి అనుమతి పొంది, అక్కడ పూర్తిస్థాయి కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించారు. ప్రస్తుతం ఇక్కడ బజాజ్ షోరూంలు, మసాజ్ పార్లర్లు నిర్వహిస్తున్నారు.

> అక్రమ సెల్లార్: అనుమతి లేకుండానే సెల్లార్ నిర్మాణం చేపట్టారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ (Occu pancy Certificate) జారీ చేయడం గమనార్హం.

**మరో అంతస్తుపై 'ఐరన్' పంజా:**

తాజాగా అనుమతి లేని ఆరవ అంతస్తును ఐరన్ రేకులతో నిర్మిస్తున్నారు. ఇది అగ్ని ప్రమాదాలకు పొంచి ఉన్న ముప్పుగా స్థానికులు పేర్కొంటున్నారు.

**గల్లీలో లిఫ్ట్.. ఫైర్ సేఫ్టీకి పాతర!**

అగ్ని ప్రమాదం సంభవిస్తే ఫైర్ ఇంజన్లు వెళ్లడానికి కనీస స్థలం (Side Open Space) లేకుండా, సైడ్ గల్లీని పూర్తిగా మూసేసి అక్రమంగా లిఫ్ట్ నిర్మాణం చేపట్టడం అత్యంత ప్రమాదకరం. ఫైర్ సేఫ్టీ నిబంధనలను బేఖాతరు చేస్తూ చేపట్టిన ఈ నిర్మాణం రేపు ఏదైనా విపత్తు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

*** అధికారుల అలసత్వం - క్రిమినల్ చర్యలకు డిమాండ్**

ఈ అక్రమాలపై పది రోజుల క్రితమే స్థానికులు వ్రాతపూర్వక ఫిర్యాదు చేసినా అధికారుల స్పందన శూన్యం. మల్కాజ్గిరి సర్కిల్ 11 అధికారులు కేవలం నోటీసులకే పరిమితమై, క్షేత్రస్థాయిలో అక్రమాలను ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**నేరారోపణలు:**

1. మున్సిపాలిటీని మోసం చేసినందుకు IPC సెక్షన్ 420 (చీటింగ్) కింద యజమానిపై కేసు నమోదు చేయాలి.
2. నిబంధనల ఉల్లంఘనను ప్రోత్సహించిన అధికారులపై అవినీతి నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాలి.

**'హైడ్రా' దృష్టి సారిస్తుందా?**

"అక్రమ కట్టడాలను కూల్చివేస్తాం.. అధికారులపైనా చర్యలు తీసుకుంటాం" అని చెబుతున్న *హైడ్రా (HYDRAA)* యంత్రాంగం ఈ భారీ అక్రమ కట్టడంపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. తక్షణమే ఆక్యుపెన్సీ సర్టిఫికేట్‌ను రద్దు చేసి, బిల్డింగ్‌ను సీజ్ చేయాలని, మున్సిపల్ ఖజానాకు గండి కొట్టిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఇదే తరహాలో గృహ నిర్మాణ అనుమతులతో కమర్షియల్ నిర్మాణం చింతలకుంట విజయవాడ హైవే విశాల్ మార్ట్, కల్ట్ ఫిట్ జిమ్ ,బిల్డింగ్ కమర్షియల్ కాంప్లెక్స్ .**

**అధికారులు దృష్టి సారించాలి..!**

# బీసీల భవిష్యత్తు కవితమ్మతోనే సాధ్యం

*** కెసిఆర్, రేవంత్ రెడ్డిలు దొందు దొందే.. అల్లంపల్లి రామకోటి ధ్వజం**

హైదరాబాద్ , మే 10 (భారత శక్తి) : రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల (బీసీల) విద్యా, ఉద్యోగ, సామాజిక హక్కుల సాధన ఒక్క కల్వకుంట్ల కవిత నాయకత్వంలోనే సాధ్యమవుతుందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అల్లంపల్లి రామకోటి స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

**పాలకులు బీసీలను వంచించారు**

ప్రధాన రాజకీయ పార్టీల అగ్రనేతలు బీసీల ప్రయోజనాలను విస్మరించారని రామకోటి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

- విమర్శలు: అటు కేసీఆర్, ఇటు రేవంత్ రెడ్డి ఇద్దరూ బీసీల పట్ల ఒకే రకమైన ధోరణిని అవలంబిస్తున్నారని, వారిద్దరూ "దొందు దొందే" అని విమర్శించారు.
- వైఫల్యం: పేదలకు కనీస అవసరాలైన కూడు, గూడు, విద్య మరియు వైద్యం అందించడంలో గత మరియు ప్రస్తుత పాలకులు విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.
- హెచ్చరిక: ఎన్నికల సమయంలో ఇచ్చే మోసపూరిత హామీలను నమ్మవద్దని, అబద్ధపు హామీలను పక్కన పెట్టి బీసీలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు.



**మహిళా ప్రాతినిధ్యమే లక్ష్యం**

బీసీల ఆత్మగౌరవం నిలబడాలన్నా, సామాజికంగా ఎదగాలన్నా కల్వకుంట్ల కవిత నాయకత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. "మహిళలను అత్యధిక సంఖ్యలో చట్టసభలకు (అసెంబ్లీ, పార్లమెంట్) పంపించాలనే గొప్ప సంకల్పం కవితమ్మకు ఉంది. ఆమె కృషితోనే బీసీల మనుగడ, అభివృద్ధి సాధ్యమవుతుంది."

**అల్లంపల్లి రామకోటి మూడు దశాబ్దాల పోరాటం**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య మార్గదర్శకత్వంలో గత 30 ఏళ్లుగా బీసీల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్నామని రామకోటి గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో బీసీల ఆత్మగౌరవం కోసం కవితమ్మకు మరియు బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




సీఎంఆర్ఎఫ్ చెక్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ అభివృద్ధి ప్రధాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నేత ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్బంగా మన్సురాబాద్, పద్మావతి కాలనీ నివాసి చేకూరి కృష్ణంరాజుకు నిమోనియా వ్యాధికి సంబందించిన రోగి కోసం 33 వేలు చెక్ అందించారు.ఈ కార్యక్రమంలో రవి ముదిరాజ్,తిలక్ రావ్, జక్కడి రఘువీర్ రెడ్డి, దూదిమెట్ల శివ పాల్గొనడం జరిగింది.

ఎల్బీనగర్, మే 10 (భారత శక్తి):

# బడంగ్‌పేట్ పరిధిలో ముగిసిన 'ఈవేస్ట్' సేకరణ డ్రైవ్

*** రెండు రోజుల్లో 175 కిలోల ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ**

బడంగ్‌పేట్, మే 10 (భారత శక్తి): ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జీహెచ్ఎంసీ శంషాబాద్ జోన్, బడంగ్‌పేట్ సర్కిల్ 16 పరిధిలో చేపట్టిన 99 రోజుల కార్యాచరణ విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా గత రెండు రోజులుగా (మే 9, 10 తేదీల్లో) నిర్వహించిన 'ఈవేస్ట్ మెగా కలెక్షన్ డ్రైవ్' ఆదివారంతో ముగిసింది. సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లలో చేపట్టిన ఈ కార్యక్రమంలో సుమారు 175 కిలోల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించినట్లు అధికారులు వెల్లడించారు.

*** డిజిటల్ పద్ధతిలో నమోదు - పౌరులకు ప్రోత్సాహకాలు**

ఈ డ్రైవ్ కోసం ప్రతి సేకరణ కేంద్రానికి ఒక ప్రత్యేక ఇన్‌చార్జ్‌ను నియమించారు. ప్రజల నుంచి సేకరించిన పాత ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల వివరాలను వెనువెంటనే 'లూప్ సస్టైనబిలిటీ' (Loop Sustainability) యాప్‌లో నమోదు చేశారు.




**రివార్డ్ పాయింట్లు:**

వ్యర్థాలను అందజేసిన పౌరులకు ప్రోత్సాహకంగా రివార్డ్ పాయింట్లు కేటాయించారు.

డిస్కౌంట్లు: ఈ పాయింట్లను ప్రభుత్వ గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థలు లేదా నిర్దేశిత కేంద్రాల్లో రీడీమ్ చేసుకోవడం ద్వారా వివిధ కొనుగోళ్లపై రాయితీలు పొందే వెసులుబాటు కల్పించారు.

**అధికారుల సంతృప్తి**

కార్యక్రమ నిర్వహణపై డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను బాధ్యతాయుతంగా అప్పగించిన ప్రజలకు, ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇటువంటి మరిన్ని పర్యావరణ హిత కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.

# అందానికి కేరాఫ్ అడ్రస్

: హస్తినాపురంలో 'ఏంజెల్స్ మేకప్ అండ్ బ్యూటీ'..

*** నిర్వాహకురాలు లక్ష్మి బ్యూటీ టిప్స్ మీకోసం!**

హైదరాబాద్, మే 10 (భారత శక్తి) : నేటి ఉరుకుల పరుగుల జీవితంలో సౌందర్య పోషణ అనేది కేవలం అలంకరణ మాత్రమే కాదు, అది ఒక ఆత్మవిశ్వాసం. సరిగ్గా ఇదే సూత్రాన్ని పాటిస్తూ, హస్తినాపురంలోని రాజి రెడ్డి నగర్‌లో "వెల్ ట్రెయిన్డ్ 'బ్యూటీ ఎక్స్‌పర్ట్ లక్ష్మి" నేతృత్వంలో నడుస్తున్న "ఏంజెల్స్ మేకప్ అండ్ బ్యూటీ"(Angle's Makeup and Beauty)" మహిళల మనసు గెలుచుకుంటోంది. కేవలం బ్యూటీ పార్లర్‌గానే కాకుండా, ఇక్కడ బొటిక్ మరియు ప్రొఫెషనల్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా ఎంతో మంది మహిళలకు స్వయం ఉపాధిని కూడా కల్పిస్తున్నారు.




**సంప్రదించాల్సిన వివరాలు:**

ఏంజెల్స్ మేకప్ అండ్ బ్యూటీ
నిర్వాహకురాలు: లక్ష్మి
ఫోన్: 9000669791
చిరునామా: ఇంటి నంబర్: 86992/44P, రాజి రెడ్డి నగర్, హస్తినాపురం, హైదరాబాద్.




*** అనుభవజ్ఞురాలైన లక్ష్మి అందిస్తున్న ప్రత్యేక సేవలు:**

> ప్రొఫెషనల్ మేకప్: పెళ్లిళ్లు, పార్టీలు మరియు శుభకార్యాలకు అధునాతన మేకప్ సేవలు.

> బొటిక్ కలెక్షన్స్: సరికొత్త డిజైన్లతో కూడిన వస్త్ర శ్రేణి.

> శిక్షణ కేంద్రం: బ్యూటీ మరియు టైలరింగ్‌లో ఆసక్తి ఉన్న మహిళలకు మెళకువలతో కూడిన శిక్షణ.

> సహజ సౌందర్యం కోసం లక్ష్మి సూచిస్తున్న కొన్ని బ్యూటీ టిప్స్:

వ్యాపారంతో పాటు సామాజిక బాధ్యతగా మహిళలు ఇంట్లోనే పాటించదగ్గ కొన్ని చిట్కాలను లక్ష్మి గారు ఈ సందర్భంగా పంచుకున్నారు:

1. క్లెన్సింగ్ ముఖ్యం: రోజుకు కనీసం రెండు సార్లు చల్లని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇది చర్మంపై పేరుకున్న దుమ్మును తొలగిస్తుంది.
2. సహజ ఫేస్ ప్యాక్: వారానికి ఒకసారి పెరుగు మరియు శనగపిండి కలిపి ముఖానికి రాసుకోవడం వల్ల చర్మం మృదువుగా మారుతుంది.
3. హైడ్రేషన్: చర్మం కాంతివంతంగా ఉండాలంటే రోజుకు కనీసం 34 లీటర్ల నీరు త్రాగడం తప్పనిసరి.
4. కంటి సంరక్షణ: నిద్రలేమి వల్ల వచ్చే డార్క్ సర్కిల్స్ తగ్గడానికి దోసకాయ ముక్కలను కళ్లపై ఉంచుకోవడం వల్ల ఉపశమనం లభిస్తుంది.

నాణ్యమైన సేవలు, నైపుణ్యం కలిగిన సిబ్బంది మరియు మహిళల భద్రతే లక్ష్యంగా నడుస్తున్న 'ఏంజెల్స్ మేకప్ అండ్ బ్యూటీ' ఇప్పుడు హస్తినాపురం పరిసర ప్రాంతాల్లో ఒక నమ్మకమైన బ్రాండ్‌గా అవతరించింది. మరిన్ని వివరాలకు లేదా అపాయింట్‌మెంట్ కోసం క్రింది నంబర్‌ను సంప్రదించవచ్చు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.